ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ లో
మీకు నిజం రాసే ధైర్యం ఉందా?
అందుకు
వార్త సంధ్య మీ వేదిక!
రండి — ప్రజల గళంగా,
నిజం కోసం మాతో కలవండి.
ఇప్పుడే రిపోర్టర్ గా చేరండి
vaarthasandhya@gmail.com

RNI TGTEL/25/A5065

vaartha sandhya

# వార్త సంధ్య

తెలుగు దిన పత్రిక

నిజం నిర్భయంగా మీ ముందుకు



SEGGEM KIRAN KUMAR
EDITOR & MD
VAARTHA SANDHYA , CM NEWS TV

Published From : Rangareddy, Hyderabad e - paper.vaarthasandhya.in సంపుటి : 01 సంచిక : 81 శుక్రవారం 06 - 03 - 2026 ఎడిటర్ : సెగ్గెం కిరణ్ కుమార్ పేజీలు : 08 వెల : 6/-

Published From : Rangareddy, Hyderabad e - paper.vaarthasandhya.in VOLUME : 01 Issue : 81 Friday 06 - 03 - 2026 Editor : Seggem Kiran Kumar Pages : 08 Price : 6/-

## గోదావరి పుష్కరాల కోసం

# తెలంగాణ కేబినెట్ సబ్ కమిటీ

- గోదావరి పుష్కరాల నిర్వహణపై 9 మందితో కూడిన కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు
- కమిటీ చైర్మన్‌గా మంత్రి శ్రీధర్ బాబు.. కన్వీనర్‌గా దేవాదాయశాఖ ముఖ్య కార్యదర్శి
- 2027 జూలై 23 నుంచి ప్రారంభం కానున్న గోదావరి పుష్కరాలు
- ప్రధాన ఆలయాలు, ఘాట్ల వద్ద శాశ్వత ఏర్పాట్లు చేయాలని సీఎం రేవంత్ ఆదేశం
- కేంద్రం నుంచి ప్రత్యేక నిధులు, ప్యాకేజీ కోసం ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్న ప్రభుత్వం
- 'దక్షిణ కుంభమేళా'గా పిలిచే ఈ మహా క్రతువు నిర్వహణ, ఏర్పాట్ల పర్యవేక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం కేబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు



**వార్త సంధ్య, హైదరాబాద్, మార్చి 05 :**
తెలంగాణలో ప్రతిష్ఠాత్మకంగా జరగనున్న గోదావరి పుష్కరాలకు (2027) ప్రభుత్వం ముందస్తు ఏర్పాట్లు ప్రారంభించింది. 'దక్షిణ కుంభమేళా'గా పిలిచే ఈ మహా క్రతువు నిర్వహణ, ఏర్పాట్ల పర్యవేక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం తొమ్మిది మంది సభ్యులతో కూడిన కేబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేసింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ కమిటీకి ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చైర్మన్‌గా వ్యవహరిస్తారు.కమిటీ సభ్యులుగా మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, సీతక్క, తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, పి.సుదర్శన్ రెడ్డిలను నియమించారు. దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి ఈ కమిటీకి కన్వీనర్‌గా వ్యవహరిస్తారు. అవసరాన్ని బట్టి గోదావరి తీర - మిగతా 2 లో

## రాజ్యసభ

# బరిలో కాంగ్రెస్



- నామినేషన్లు దాఖలు చేసిన సింఘ్వీ, నరేందర్ రెడ్డి
- తెలంగాణ నుంచి రెండు రాజ్యసభ స్థానాలకు కాంగ్రెస్ అభ్యర్థుల నామినేషన్
- అభిషేక్ మను సింఘ్వీ, వేం నరేందర్ రెడ్డి నామినేషన్ పత్రాల దాఖలు
- సీఎం రేవంత్ రెడ్డికి సన్నిహితుడైన నరేందర్ రెడ్డికి దక్కిన అవకాశం
- అసెంబ్లీలో కాంగ్రెస్‌కు పూర్తి బలం.. ఏకగ్రీవ ఎన్నిక లాంఛనమే

**వార్త సంధ్య, హైదరాబాద్, మార్చి 05 :**
తెలంగాణ నుంచి ఖాళీ అవుతున్న రెండు రాజ్యసభ స్థానాలకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులుగా సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ, సీఎం రేవంత్ రెడ్డి సలహాదారు వేం నరేందర్ రెడ్డి ఇవాళ నామినేషన్లు దాఖలు చేశారు. శాసనసభా వ్యవహారాల - మిగతా 2 లో


2 లో

## తెలంగాణలో

# భానుడి భగభగ

- ములుగులో 39 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు
- పెరుగుతున్న పగటిపూట ఉష్ణోగ్రతలు
- ఆదిలాబాద్, ఖమ్మం, జగిత్యాలలో అత్యధిక ఉష్ణోగ్రతలు
- వృద్ధులు, పిల్లలు జాగ్రత్తలు తీసుకోవాలని వాతావరణ శాఖ సూచనం

## 'భారత అతిథి నౌక'పై

# అమెరికా దాడి చేసింది!

- ఇరాన్ మంత్రి..
- స్పందించిన భారత్
- ఫిబ్రవరి 16 నుండి 25 వరకు విశాఖ తీరంలో విన్యాసాల్లోపాల్గొన్న ఐరిస్ దేనా
- భారత అతిథిపై దాడి జరిగిందన్న ఇరాన్ విదేశాంగ మంత్రి
- ఫిబ్రవరి 25 తర్వాత ఆ యుద్ధ నౌక భారత అతిథి కాదన్న అధికార వర్గాలు



**వార్త సంధ్య, ఢిల్లీ, మార్చి 05 :**
భారత్ తూర్పు తీరంలో జరిగిన నౌక విన్యాసాల్లో పాల్గొని తిరిగి వెళుతున్న ఇరాన్ యుద్ధ నౌకను అమెరికా ముంచివేసిన విషయం తెలిసిందే. విశాఖలో జరిగిన విన్యాసాల్లో పాల్గొన్న ఈ నౌక శ్రీలంక సమీపానికి చేరుకుంది. అప్పటికే అమెరికా, ఇజ్రాయెల్‌తో ఇరాన్ యుద్ధం కొనసాగుతున్న నేపథ్యంలో... ఐరిస్ దేనా అనే ఈ యుద్ధ నౌకపై అమెరికా దాడి చేసింది.ఈ దాడిని భారత అతిథిపై జరిగిన దాడిగా ఇరాన్ మంత్రి అభివర్ణించగా, భారత ప్రభుత్వ వర్గాలు దీనిని కొట్టిపారేశాయి. ఐరిస్ దేనా మీద దాడిపై ఇరాన్ - మిగతా 2 లో


2 లో

### తిరుపతిలో కవిత నోట

## 'జై ఆంధ్ర' నినాదం

- తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి దర్శనానికి వచ్చిన కవిత
- రేణిగుంట విమానాశ్రయంలో జై ఆంధ్ర అంటూ నినాదం
- తన పార్టీకి స్వామి వారి ఆశీస్సులు ఉంటాయని నమ్ముతున్నానని వ్యాఖ్య

## సమస్యలకు సైనిక చర్యలు

# పరిష్కారం కాదు

- యుద్ధాలకు ముగింపు పలకాలి
- భారత ప్రధానమంత్రి మోదీ
- సైనిక చర్యలతో సమస్యలకు పరిష్కారం రాదన్న ప్రధాని
- శాంతి, సంభాషణ, రాజనీతికే భారత్ ప్రాధాన్యం
- ఫిన్లాండ్‌తో డిజిటల్, సస్టైన- బిలిటీ రంగాల్లో వ్యూహాత్మక భాగస్వామ్యం
- ఈ ఏడాది వరల్డ్ సర్క్యులర్ ఎకానమీ ఫోరమ్‌ను భారత్‌లో ఫిన్లాండ్‌తో కలిసి నిర్వహించనున్నట్లు ప్రకటించారు



**వార్త సంధ్య, ఢిల్లీ, మార్చి 05 :**
ప్రపంచవ్యాప్తంగా కొనసాగుతున్న యుద్ధాలు, భద్రతా ఉద్రిక్తతల నేపథ్యంలో శాంతి, సంభాషణల ద్వారానే సమస్యలకు పరిష్కారం సాధ్యమని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. ఉక్రెయిన్ నుంచి పశ్చిమాసియా వరకు అనేక ప్రాంతాల్లో యుద్ధ మేఘాలు కమ్ముకున్నాయని, సైనిక చర్యలకన్నా చర్చలు, రాజనీతే శాశ్వత పరిష్కారమని అన్నారు. - మిగతా 2 లో


2 లో

## జగన్ జీతం తీసుకోవడం లేదు

- స్పీకర్ అయ్యన్నపాత్రుడు
- వైసీపీ ఎమ్మెల్యేలు సభకు హాజరు కాకపోవడంపై అయ్యన్నపాత్రుడు అసహనం
- గవర్నర్ ప్రసంగం రోజున సభలో కాసేపు ఉన్నంత మాత్రాన అది పూర్తి హాజరు కాదని వ్యాఖ్య
- వైసీపీకి ప్రతిపక్ష హోదా ఇవ్వడం సాధ్యం కాదన్న స్పీకర్

## 'వందేళ్లకు పైబడిన చెట్లు కొట్టేయడం

# ఆవేదన కలిగిస్తోంది'



- ప్రత్యేక పాలసీ తీసుకొస్తామన్న పవన్
- కొట్టేసిన చెట్లను మళ్లీ తిరిగి నాటేలా పాలసీని రూపొందిస్తామన్న పవన్ కల్యాణ్
- సామాజిక బాధ్యత కింద పర్యావరణ పరిరక్షణకు చర్యలు చేపడతామని హామీ

**వార్త సంధ్య, అమరావతి, మార్చి 05 :**
రాష్ట్రంలో 3 వేల గ్రామాల్లో తాగునీటి సమస్య ఉన్నట్లు గుర్తించడంతో పాటు దాని పరిష్కారానికి చర్యలు చేపట్టామని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తెలిపారు. పంచాయతీరాజ్ శాఖకు రూ.15,485 కోట్లు, గ్రామీణాభివృద్ధిశాఖ రూ.11,217 కోట్లు, అటవీ, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖలకు రూ.713 కోట్లు బడ్జెట్ గ్రాంట్ల - మిగతా 2 లో

## శంకుస్థాపన చేసింది నేనే

# పూర్తి చేసి నీళ్లిచ్చేది నేనే

- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు
- వెలిగొండకు శంకుస్థాపన చేసింది నేనే పూర్తి చేసి నీళ్లిచ్చేది నేనే
- వెలిగొండ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసి 30 ఏళ్లు పూర్తి
- నాడు ప్రకాశం ప్రజల కష్టాలు చూడలేకే ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టానన్న సీఎం
- ఈ ఏడాది జులై నాటికి తొలి దశ పనులు పూర్తి చేసి కృష్ణా జలాలు అందిస్తాం
- 2027-28 నాటికి వెలిగొండ ఫేజ్-2 పనులు కూడా పూర్తి చేస్తామని వెల్లడి
- గత ప్రభుత్వం ప్రాజెక్టును పూర్తి చేయకుండానే ప్రారంభోత్సవం చేసిందని విమర్శ



**వార్త సంధ్య, అమరావతి, మార్చి 05 :**
వెలిగొండ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసి సరిగ్గా 30 ఏళ్లు పూర్తయ్యింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు సోషల్ మీడియా వేదికగా స్పందించారు. "వెలిగొండకు శంకుస్థాపన చేసింది నేనే... పూర్తి చేసి నీళ్లు ఇచ్చేది నేనే" అని ఆయన స్పష్టమైన ప్రకటన చేశారు. ఉమ్మడి ప్రకాశం జిల్లా రైతాంగం చిరకాల వాంఛ అయిన ఈ ప్రాజెక్టు పనుల పురోగతిని, భవిష్యత్ కార్యాచరణను ఆయన ప్రజలతో పంచుకున్నారు. 1996 మార్చి 5వ తేదీ తనకు ఇంకా స్పష్టంగా గుర్తుందని చంద్రబాబు పేర్కొన్నారు.
ఆనాడు ఉమ్మడి ప్రకాశం - మిగతా 2 లో

# సంపాదకీయం

## పశ్చిమాసియా మంటలు!



అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్, ఇజ్రాయెల్ ప్రధాని బెంజిమిన్ నెతన్యాహూల బాధ్యతారహిత చర్యతో ఒక్కసారిగా పశ్చిమాసియా నిప్పులకొలిమైంది. శనివారం ఉదయం ఒక పథకం ప్రకారం ఇజ్రాయెల్, అమెరికా సైనిక బలగాలు ఇరాన్ రాజధాని టెహ్రాన్ సహా అనేక నగరాలు, పట్టణాలపై బాంబులతో, క్షిపణులతో విరుచుకుపడి ఆరంభంలోనే ఇరాన్ మత నాయకుడు అయతుల్లా అలీ ఖమేనీతోపాటు ఆయనతో చర్చిస్తున్న కీలకమంత్రులు, రక్షణరంగ బాధ్యులతో సహా దాదాపు 30 మందిని హత మార్చాయి. పర్యవసానంగా యుద్ధం ఆరంభమైన మూడో రోజుకే ఇరాన్ ప్రతిదాడులతో పశ్చిమాసియా దేశాలన్నీ భగ్గున మండుతున్నాయి. అమెరికా సైనిక స్థావరాలే లక్ష్యంగా సాగుతున్న ఈ దాడులతో కోట్లాదిమంది ప్రజలు ప్రాణాలు గుప్పెట్లో పెట్టు కుని ఉన్నారు. మంగళవారం విమాన రాకపోకలు మొదలెడతామని దుబాయ్ అంటు న్నది. సాధ్యాసాధ్యాలపై సంశయాలున్నాయి. సాధారణంగా యుద్ధం తొలి దశలో దేశాధినేతలు, ఇతర కీలక బాధ్యుల జోలికి పోరు. చర్చలకు రప్పించటం, రాజీ తప్ప మరే మార్గమూ లేదన్న అభిప్రాయం కలిగించడం దీని వెనకుండే వ్యూహం. కానీ ట్రంప్, నెతన్యాహూల దుందుడుకుతనం ఆ అవ కాశానికి శాశ్వతంగా తలుపులు మూసింది. అందుకే యుద్ధం ఎడతెగకుండా సాగుతుందన్న అభిప్రాయం బలపడుతోంది. బాలలపై లైంగిక నేరాలకు పాల్పడ్డ ఎప్‌స్టీన్‌తో ఉన్న నీతిబాహ్య సంబంధాలు బట్టబయలు కావటం, స్వీయ తప్పిదాలతో అమెరికా ఆర్థిక వ్యవస్థ దివాలా స్థితికి చేరుకుని సాధారణ ప్రజానీకం దుర్భరమైన స్థితిలో బతుకీడ్వటంవంటి పరిణామాల నేపథ్యంలో వచ్చే నవంబర్ మధ్యంతర ఎన్నికల్లో ఓటమి ఖాయమని తెలిసి ట్రంప్ ఈ దుస్సాహసానికి తెగించారు. అటు పీకల్లోతు అవినీతి ఆరోపణల్లో కూరుకుపోయి పదవీభ్రష్టత్వం, జైలు తప్పవని బెంగటిల్లుతున్న నెతన్యాహూ సరిజోడీ అయ్యారు. ఇద్దరికిద్దరూ ప్రపంచాన్ని ప్రమాదపుటంచుల్లోకి నెట్టారు. అంతక్రితం మాటెలా ఉన్నా పశ్చిమాసియాకు సంబంధించి అమెరికా మూడున్నర దశాబ్దాలుగా కట్టుకథలతో కాలక్షేపం చేస్తోంది. అకారణంగా దాడులకు దిగుతూ, జనహననానికి పాల్పడుతూ తప్పుడు సాకులు వెదుకుతోంది. మొదట ఇరాక్‌కువైట్‌ల మధ్య చిచ్చురగిల్చి, ఆ తర్వాత ఇరాక్‌ను అదుపు చేయడానికంటూ 1990-91లో 'ఆపరేషన్ డిజర్ట్ స్టార్మ్' పేరిట అమెరికా విరుచుకుపడింది. కనీసం అప్పుడు భద్రతా మండలి అనుమతి తీసుకుంది. 35 దేశాలను తోడుతెచ్చుకుంది. అసత్యాలే చెప్పినా దేశ ప్రజలనుద్దేశించి సీనియర్ బుష్ నాలుగు దఫాలు ప్రసంగించారు. కానీ చివరకు అదంతా అమెరికా మాయోపాయం వల్లే జరిగిందని ఆలస్యంగా గ్రహించిన చాలా దేశాలు సీనియర్ బుష్ కుమారుడు జార్జి డబ్ల్యూ బుష్ ఆధ్వర్యంలో సాగిన 2003 నాటి 'ఆపరేషన్ ఇరాకీ ఫ్రీడమ్' యుద్ధానికి మొహం చాటేశాయి. 'జీవ రసాయన ఆయుధాల' సాకుతో జరిపిన ఆ యుద్ధానికి బ్రిటన్, పోలెండ్, ఆస్ట్రేలియాలు మాత్రమే సహకరించాయి. భద్రతామండలి ఆమోదం దక్కలేదు. 2015 నాటికి 'జీవ రసాయన ఆయుధాలు' కూడా బూటకమని తేలింది.అందుకే కావొచ్చు... ట్రంప్ భద్రతామండలి సంగతలా ఉంచి, కనీసం చట్ట ప్రకారం అమెరికా ప్రతినిధుల సభ అనుమతి సైతం తీసుకోకుండా ఇప్పుడు చిచ్చు రగిల్చారు. ప్రపంచంలో జరిగే ఏ యుద్ధంలోనూ తలదూర్చబోనని హామీ ఇచ్చి ట్రంప్ గద్దెనెక్కారు. తీరా అందుకు విరుద్ధమైన పోకడలుపోతున్నారు. వాస్తవానికి అమెరికాఇరాన్‌లు ఒప్పందానికి చేరువలోవున్నాయని మధ్యవర్తి ఒమన్ ప్రకటించింది. కానీ 24 గంటలు గడవకుండానే ఏకపక్షంగా ట్రంప్ ఈ దుస్సాహసానికి తెగబడ్డారు.ఇరాన్‌తో స్నేహం నటిస్తూనే సౌదీ ద్రోహం చేసిందనీ, ఖమేనీపై దాడి వెనక దాని పాత్ర ఉన్నదనీ మీడియా కథనం. తమ సైనిక స్థావరాలుంటే ఇరుగుపొరుగు కన్నెత్తి చూడరని చెబుతూ 80వ దశకం నుంచి గల్ఫ్ దేశాలన్నిటా అమెరికా వాటిని నెలకొల్పింది. ఇరాన్ ప్రతీకార దాడులు అదంతా భ్రమగా తేల్చాయి. ఇప్పుడు హోర్మూజ్ జలసంధి మూతబడింది. ట్రంప్ నెతన్యాహూ ద్వయం కదిలించిన ఈ తేనెతుట్టె ఇంకెన్ని పరిణామాలకు దారి తీస్తుందో,ఎంత జన నష్టానికీ, విధ్వంసానికీ కారణమవుతుందో చూడాల్సి ఉంది.

## శంకుస్థాపన చేసింది నేనే పూర్తి చేసి నీళ్లిచ్చేది నేనే



**మొదటిపేజీ తరువాయి** - జిల్లాలోని పశ్చిమ ప్రాంతం తీవ్ర కరవు కాటకాలతో, కనీసం తాగడానికి నీళ్లు లేక అల్లాడుతున్న పరిస్థితి ఉందన్నారు. ఆ ప్రజల కష్టాలు తీర్చేందుకు 30 ఏళ్ల క్రితం ముఖ్యమంత్రిగా తానే ఈ ప్రాజెక్టుకు తొలి అడుగు వేశానని గుర్తుచేసుకున్నారు. శ్రీశైలం జలాశయం ఫోర్‌షోర్ నుంచి 43.50 టీఎంసీల నీటిని మళ్లించి... ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాల్లోని 4.38 లక్షల ఎకరాలకు సాగునీరు, 15 లక్షల మందికి తాగునీరు అందించాలనే బృహత్తర లక్ష్యంతో నాడు వెలిగొండకు భూమిపూజ చేశామని తెలిపారు.అయితే, ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్ల ప్రాజెక్టు పనులు నత్తనడకన సాగాయని సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. తిరిగి 2014-19 మధ్య తమ ప్రభుత్వ హయాంలో రూ.1,414 కోట్లు ఖర్చు చేసి పనులను వేగవంతం చేశామన్నారు. కానీ, ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వం అరకొర పనులతో తీవ్ర నిర్లక్ష్యం చేసిందని, ప్రాజెక్టు పూర్తి కాకుండానే ప్రారంభోత్సవాలంటూ ప్రజలను మోసం చేసి నవ్వులపాలైందని విమర్శించారు.2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వెలిగొండ ప్రాజెక్టుకు అత్యంత ప్రాధాన్యం ఇచ్చామని చంద్రబాబు తెలిపారు. గతంలో పెండింగ్ ఉన్న రూ.140 కోట్ల బిల్లులను వెంటనే క్లియర్ చేశామని, ప్రాజెక్టు నిర్మాణంపై ఇప్పటివరకు రూ.585 కోట్లు ఖర్చు చేశామని వివరించారు. ప్రస్తుతం పనులు శరవేగంగా జరుగుతున్నాయని, హెడ్ రెగ్యులేటర్‌కు సంబంధించి 2,200 క్యూబిక్ మీటర్ల కాంక్రీట్ పనులు పూర్తయ్యాయని వెల్లడించారు. అలాగే రూ.456 కోట్లతో ఫీడర్ కెనాల్ లైనింగ్, రిటైనింగ్ వాల్ పనులు చురుగ్గా సాగుతున్నాయని పేర్కొన్నారు.రైతుల కలను సాకారం చేసే దిశగా అడుగులు వేస్తున్నామని, ఈ ఏడాది (2026) జులై నాటికి వెలిగొండ తొలి దశ (ఫేజ్-1) పనులు పూర్తి చేసి కృష్ణా జలాలను తీసుకొస్తామని సీఎం హామీ ఇచ్చారు. అలాగే 2027-28 నాటికి ఫేజ్-2 నిర్మాణం కూడా పూర్తి చేస్తామన్నారు. కరవు ప్రాంతంలో ప్రతి ఎకరానికి నీళ్లిచ్చి, హార్టికల్చర్ సాగును ప్రోత్సహించి రైతన్నల జీవితాల్లో వెలుగులు నింపుతామని చంద్రబాబు స్పష్టం చేశారు.

## 'వందేళ్లకు పైబడిన చెట్లు కొట్టేయడం ఆవేదన కలిగిస్తోంది'

**మొదటిపేజీ తరువాయి** - కోసం అసెంబ్లీలో పవన్ కల్యాణ్ ప్రతిపాదించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు బండారు సత్యనారాయణమూర్తి, పంచకర్ల రమేశ్ మాట్లాడారు. పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, అటవీశాఖల్లో పవన్ కల్యాణ్ తీసుకొచ్చిన మార్పులు, జరుగుతున్న అభివృద్ధి గురించి వారి వివరించారు. కొన్ని సూచనలు చేశారు.రీ లొకేషన్ కోసం ప్రత్యేక పాలసీ: ఆ తర్వాత రోడ్ల విస్తరణ సమయంలో అడ్డంగా ఉన్నాయంటూ వందేళ్లకు పైబడిన చెట్లను కొట్టేయడం ఆవేదన కలిగిస్తోందని స్పీకర్ అయ్యన్నపాత్రుడు అసెంబ్లీలో చర్చ సందర్భంగా ప్రస్తావించారు. వృక్షాలను కొట్టేయకుండా వేరే దగ్గర వాటిని మళ్లీ నాటితే చిగురిస్తాయని ఈ విధంగా తన నియోజకవర్గంలో చేశామని తన అనుభవాన్ని పంచుకున్నారు. దీనిపై స్పందించిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మాట్లాడుతూ రహదారుల విస్తరణ కోసం వందేళ్లకు పైగా వయసున్న వృక్షాలు తొలగించాల్సి రావటం తనను బాధిస్తుందన్నారు. అందుకే వాటిని సురక్షితంగా వేరే ప్రాంతానికి తరలించేందుకు ప్రత్యేక పాలసీ తీసుకు రానున్నట్లు వెల్లడించారు.వందల ఏళ్ల వయసున్న చెట్లను తొలగించడం నాకు కూడా చాలా బాధగా అనిపిస్తుంది. రోడ్డు పునరుద్ధరణలో అటువంటి సమస్య తలెత్తకుండా తగిన చర్యలు చేపడతాం. గౌరవ సభ్యులు ప్రస్తావించిన జిల్లా పరిషత్‌ల ఏర్పాటు వచ్చే ఎన్నికల నాటికి పూర్తి చేస్తాం. అలాగే మొక్కలకు జియో ట్యాగ్‌లు పెట్టే ఏర్పాటు చేస్తున్నాం. మొక్కలు నాటడమే కాకుండా వాటి సంరక్షణ దిశగా తీసుకునే చర్యల గురించి పూర్తి వివరాలు మీకు తెలియజేస్తాం.వాటి సంరక్షణపై ప్రత్యేక దృష్టి: నెలరోజుల్లోనే దీనిపై సానుకూల నిర్ణయం వెలువడుతుందన్నారు. స్థానిక ఎన్నికల లోపే కొత్త జిల్లాల్లో జిల్లా పరిషత్ కార్యాలయాలు ఏర్పాటు చేస్తామని ఆయన అన్నారు. మొక్కలు నాటిన తర్వాత వాటి సంరక్షణపైన కూడా



దృష్టి పెడతామని అన్నారు. జియో ట్యాగింగ్ ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్నామని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చెప్పారు.

## జగన్ జీతం తీసుకోవడం లేదు



**మొదటిపేజీ తరువాయి** - ఆంధ్రప్రదేశ్ శాసనసభ బడ్జెట్ సమావేశాలకు వైసీపీ ఎమ్మెల్యేలు గైర్హాజరవుతుండటంపై స్పీకర్ అయ్యన్నపాత్రుడు తీవ్రంగా స్పందించారు. ఈరోజు అసెంబ్లీలో ఆయన మాట్లాడుతూ, ప్రజలు తమ సమస్యల గురించి గళం విప్పుతారని ఓట్లు వేసి గెలిపిస్తే, సభకు రాకుండా పారిపోవడం ప్రజాస్వామ్యాన్ని పరిహసించడమేనని మండిపడ్డారు. సభకు హాజరుకాకుండా కేవలం బయట ఉంటూ జీతభత్యాలు తీసుకోవడం నైతికంగా సరికాదని అన్నారు. వైసీపీ ఎమ్మెల్యేలంతా జీతాలు తీసుకుంటున్నారని, ఆ పార్టీ అధినేత జగన్ మాత్రం జీతం తీసుకోవడం లేదని చెప్పారు.కేవలం గవర్నర్ ప్రసంగం రోజున వచ్చి కాసేపు నిరసన తెలిపి వెళ్లినంత మాత్రాన అది పూర్తిస్థాయి హాజరు అనిపించుకోదని స్పీకర్ స్పష్టం చేశారు. రాజ్యాంగ నిబంధనల ప్రకారం వరుసగా 65 రోజుల పాటు సభకు అనుమతి లేకుండా గైర్హాజరైతే ఆ సభ్యులపై కఠిన చర్యలు తీసుకునే అవకాశం ఉందని, వారికి నోటీసులు జారీ చేస్తామని హెచ్చరించారు. బాధ్యతారాహిత్యంగా వ్యవహరించే ప్రజా ప్రతినిధులను 'రీకాల్' చేసే హక్కు ప్రజలకు ఉండాలని, దీనిపై చట్ట సవరణలు అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ సమస్య కేవలం ఏపీకే పరిమితం కాదని, దేశవ్యాప్తంగా చట్టసభల గౌరవాన్ని కాపాడటానికి లోక్‌సభ స్పీకర్‌ను కలిసి చర్చిస్తానని తెలిపారు.ప్రస్తుతం అసెంబ్లీలో ప్రతి ఎమ్మెల్యే సీటు వద్ద ఏర్పాటు చేసిన ఏఐ ఆధారిత ఫేషియల్ రికగ్నిషన్ కెమెరాల ద్వారా సభ్యుల హాజరును కచ్చితంగా నమోదు చేస్తున్నామని, దీని ద్వారా ఎవరు ఎంతసేపు సభలో ఉన్నారో రికార్డు అవుతుందని స్పీకర్ వివరించారు. నిబంధనల ప్రకారం కనీసం 10 శాతం సీట్లు (18 మంది ఎమ్మెల్యేలు) ఉన్న పార్టీకి మాత్రమే ప్రతిపక్ష హోదా లభిస్తుందని, కేవలం 11 సీట్లు ఉన్న వైసీపీకి ఆ హోదా ఇవ్వడం సాధ్యం కాదని అయ్యన్న పాత్రుడు మరోసారి తేల్చిచెప్పారు.

## రాజ్యసభ బరిలో కాంగ్రెస్



**మొదటిపేజీ తరువాయి** - మంత్రి డి. శ్రీధర్ బాబు నాయకత్వంలో వీరు తెలంగాణ అసెంబ్లీలో రిటర్నింగ్ అధికారి ఉపేందర్ రెడ్డికి తమ నామినేషన్ పత్రాలను సమర్పించారు. ఈ కార్యక్రమానికి టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, పలువురు మంత్రులు, కాంగ్రెస్ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఇతర ముఖ్య నేతలు హాజరయ్యారు.అంతకుముందు ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ (ఏఐసీసీ) ఈ ఇద్దరి పేర్లను అధికారి కంగా ప్రకటించింది. జాతీయ స్థాయిలో పార్టీకి న్యాయపరమైన అంశాల్లో కీలకంగా వ్యవహరిస్తున్న సుప్రీంకోర్టు న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీకి కాంగ్రెస్ అధిష్ఠానం మరోసారి అవకాశం కల్పించింది. ఆయన వాగ్ధాటి, పార్లమెంటులో చురుకైన పాత్ర పార్టీకి ఆస్తిగా భావిస్తోంది. ఇక, రెండో అభ్యర్థిగా పలువురు సీనియర్ నేతల పేర్లు ప్రచారంలో ఉన్నప్పటికీ, అధిష్ఠానం మాత్రం సీఎం రేవంత్ రెడ్డికి అత్యంత సన్నిహితుడు, ఆయన సలహాదారుగా ఉన్న వేం నరేందర్ రెడ్డి వైపు మొగ్గు చూపింది. ప్రస్తుతం సిట్టింగ్ సభ్యులుగా ఉన్న అభిషేక్ మను సింఘ్వీ, కేఆర్ సురేశ్ రెడ్డిల పదవీకాలం ఏప్రిల్ 9తో ముగియను ండటంతో ఈ ఎన్నికలు అనివార్యమయ్యాయి. 2024లో కాంగ్రెస్‌లో చేరిన కె. కేశవరావు రాజీనామాతో ఖాళీ అయిన స్థానానికి సింఘ్వీ ఎన్నికైన విషయం తెలిసిందే. ఇక, కేఆర్ సురేశ్ రెడ్డి ప్రస్తుతం బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ నేతగా ఉన్నారు.ఈ నెల 16న రాజ్యసభ ఎన్నికల పోలింగ్ జరగనుండగా, నామినేషన్ల దాఖలుకు ఇవాళే చివరి రోజు. ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్ ఈ ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఆసక్తి చూపకపోవడంతో కాంగ్రెస్ అభ్యర్థులు ఇద్దరూ ఏకగ్రీవంగా ఎన్నిక కావడం దాదాపు ఖాయంగా కనిప స్తోంది. 119 మంది సభ్యులున్న తెలంగాణ అసెంబ్లీలో రెండు స్థానా లను గెలుచుకోవడానికి అవసరమైన సంఖ్యాబలం అధికార కాంగ్రెస్ పార్టీకి ఉంది. కాంగ్రెస్‌కు 66 మంది ఎమ్మెల్యేలు ఉండగా, మిత్ర పక్షం సీపీఐకి ఒక సభ్యుడు ఉన్నారు. కాంగ్రెస్‌కు మిత్రపక్షంగా భావించే ఎంఐఎంకు ఏడుగురు ఎమ్మెల్యేలు ఉన్నారు. మరోవైపు బీఆర్ ఎస్‌కు అధికారికంగా 37 మంది సభ్యులు ఉన్నప్పటికీ, వారిలో దాదాపు 10 మంది 2024లోనే కాంగ్రెస్‌కు మద్దతు పలికారు. బీజేపీకి 8 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. ఈ సంఖ్యాబలం దృష్ట్యా కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు లాంఛనప్రా యమేనని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

## గోదావరి పుష్కరాల కోసం తెలంగాణ కేబినెట్ సబ్ కమిటీ

**మొదటిపేజీ తరువాయి** -ప్రాంతాల ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను ప్రత్యేక ఆహ్వానితులుగా సమావేశాలకు పిలవనున్నారు. త్వరలోనే కమిటీ సమావేశమై సిఫార్సులను అందజేయనుంది. 2027 జూలై 23న గోదావరి పుష్కరాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికే అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈసారి వచ్చే భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని కేంద్రం నుంచి ప్రత్యేక ప్యాకేజీ కోరాలని ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్రంలో సుమారు 560 కిలోమీటర్ల మేర గోదావరి ప్రవహిస్తుండటంతో దాదాపు 74 ఘాట్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు ఉన్నాయి. ముఖ్యంగా బాసర, కాళేశ్వరం, ధర్మపురి, భద్రాచలం ఆలయాల వద్ద రద్దీ ఎక్కువగా ఉండే అవకాశం ఉండటంతో అక్కడ ప్రాధాన్యత ఇవ్వాలని సీఎం సూచించారు.పుష్కరాల ఏర్పాట్లు తాత్కాలికంగా కాకుండా, శాశ్వత ప్రాతిపదికన ఉండాలని సీఎం స్పష్టం చేశారు. ఆలయాల అభివృద్ధి, పర్మనెంట్ పుష్కర ఘాట్లు, రోడ్లు, వసతి సముదాయాలు నిర్మించాలని ఆదేశించారు. రోజుకు రెండు లక్షల మంది భక్తులు వచ్చినా ఇబ్బంది లేకుండా ట్రాఫిక్, పార్కింగ్, మంచినీటి సౌకర్యాలు కల్పించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.

## తెలంగాణలో భానుడి భగభగ

**మొదటిపేజీ తరువాయి** -తెలంగాణలో ఎండలు మండిపోతున్నాయి. భానుడి భగభగతో పగటిపూట ఉష్ణోగ్రతలు క్రమంగా పెరుగుతున్నాయి. మార్చి మొదటి వారంలోనే ఎండలు తీవ్రస్థాయికి చేరుకుంటున్నాయి. గురువారం ములుగు జిల్లా మంగపేటలో అత్యధికంగా 39 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. ఆదిలాబాద్, ఖమ్మం, జగిత్యాలలో 38.9 డిగ్రీలు, మంచిర్యాలలో 38.7 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది.రానున్న రోజుల్లో ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. వృద్ధులు, పిల్లలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది. ములుగు, ఆదిలాబాద్, జగిత్యాల, ఖమ్మం, మంచిర్యాల, జయశంకర్ భూపాలపల్లి, కుమురంభీమ్, నాగర్ కర్నూలు, నిజామాబాద్ తదితర జిల్లాల్లో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మేడ్చల్ మల్కాజ్‌గిరి, హైదరాబాద్, సిద్దిపేట తదితర జిల్లాల్లో 37 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది.

## తిరుపతిలో కవిత నోట 'జై ఆంధ్ర' నినాదం

**మొదటిపేజీ తరువాయి** -తెలంగాణ రాజకీయాల్లో తనకంటూ ఒక నూతన ప్రస్థానాన్ని ప్రారంభించేందుకు సిద్ధమవుతున్న కల్వకుంట్ల కవిత తిరుపతి పర్యటనలో చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు రెండు రాష్ట్రాల్లోనూ చర్చనీయాంశంగా మారాయి. కొత్త పార్టీని ప్రకటించబోతున్నట్లు ఇప్పటికే సంకేతాలిచ్చిన ఆమె... తిరుమల శ్రీవారి మొక్కు తీర్చుకోవడానికి కుటుంబ సభ్యులు, జాగృతి నాయకులతో కలిసి తిరుపతికి చేరుకున్నారు.రేణిగుంట విమానాశ్రయంలో మీడియా ప్రతినిధులతో మాట్లాడుతున్న సమయంలో ఆమె 'జై ఆంధ్ర' అని నినాదం చేయడం అందరినీ ఆశ్చర్యపరిచింది. తన రాక సందర్భంగా ఏపీలోని శ్రేయోభిలాషులు, అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వాగతం పలికారని కృతజ్ఞతలు తెలియజేశారు. త్వరలో తాము ప్రారంభించబోతున్న రాజకీయ పార్టీకి శ్రీ వేంకటేశ్వరస్వామి వారి ఆశీస్సులు ఉంటాయని నమ్ముతున్నానని అన్నారు.మరోవైపు, తనను ఇబ్బంది పెట్టిన కేసుల నుంచి కోర్టు క్లీన్ చిట్ ఇవ్వడంపై కవిత హర్షం వ్యక్తం చేశారు. సత్యం తన వైపు ఉన్నందునే దైవకృపతో కేసుల నుంచి విముక్తి లభించిందని, ఆ మొక్కు తీర్చుకునేందుకే అలిపిరి నుంచి కాలినడకన తిరుమలకు వెళుతున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా తాను స్థాపించబోయే కొత్త రాజకీయ పార్టీకి శ్రీవారి ఆశీస్సులు ఉంటాయని ఆమె విశ్వాసం వ్యక్తం చేశారు. తెలంగాణ అస్తిత్వం ప్రాతిపదికగా తన రాజకీయ ప్రయాణం ఉంటుందని చెబుతున్న కవిత, ఏపీలో 'జై ఆంధ్ర' అనడం వెనుక వ్యూహాత్మక కారణాలు ఏమైనా ఉన్నాయా అనే చర్చ రాజకీయ వర్గాల్లో మొదలైంది.ముఖ్యంగా హైదరాబాద్‌తో పాటు తెలంగాణలోని ఇతర ప్రాంతాల్లో నివసిస్తున్న ఏపీ సెటిలర్ల ఓట్లు ఏ ఎన్నికల్లోనైనా కీలకంగా మారుతుంటాయి. ఈ నేపథ్యంలో, వారిని ఆకట్టుకోవడానికి కవిత ఈ నినాదాన్ని వాడుకున్నారా? అనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ప్రస్తుతం ఆమె కుటుంబ సభ్యులతో కలిసి అలిపిరి మెట్ల మార్గం ద్వారా తిరుమలకు వెళుతున్నారు. రేపు ఉదయం స్వామివారిని దర్శించుకోనున్నారు. ఈ పర్యటన ముగిసిన వెంటనే తన కొత్త పార్టీ పేరు మరియు విధివిధానాలను అధికారికంగా ప్రకటించే అవకాశం ఉంది.

## 'భారత అతిథి నౌక'పై అమెరికా దాడి చేసింది!


**మొదటిపేజీ తరువాయి** -

విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాఘ్చీ స్పందిస్తూ, ఇరాన్ తీరానికి సుమారు రెండు వేల కిలోమీటర్ల దూరంలో సముద్రంలో అమెరికా దారుణానికి పాల్పడిందని అన్నారు. తమ దేశానికి చెందిన ఈ నౌకను అన్యాయంగా పేల్చివేశారని మండిపడ్డారు. 130 మంది సిబ్బందితో ఉన్న భారతీయ నౌకాదళ అతిథిని అంతర్జాతీయ జలాల్లో ఎలాంటి హెచ్చరికలు లేకుండా పేల్చివేశారని ఆరోపించారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్' వేదికగా ట్వీట్ చేశారు.ఇరాన్‌కు చెందిన ఈ నౌకను 'భారత నావికాదళ అతిథి' అని ఇరాన్ మంత్రి పేర్కొనడం పట్ల భారత అధికార వర్గాలు స్పందించినట్లు ఇంగ్లీష్ మీడియాలో కథనాలు వచ్చాయి. ఇది దురదృష్టకర సంఘటన అయితే ఈ యుద్ధ నౌక ఆపద సమయంలో తమ సహాయం కోరలేదని వెల్లడించాయి. ఫిబ్రవరి 16 నుంచి 25 వరకు విశాఖలో జరిగిన ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూలో ఇరాన్‌కు చెందిన ఐరిస్ దేనా పాల్గొన్నట్లు ఆ వర్గాలు తెలిపాయి. ఆ తర్వాత ఆ నౌక ఇక్కడి నుంచి బయలుదేరి వెళ్లిందని, ఫిబ్రవరి 28న ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ దాడులు ప్రారంభించిందని గుర్తు చేశాయి.ఫిబ్రవరి 25న ఈ ఓడ తిరిగి బయలుదేరి భారత సముద్ర జలాలను దాటి అంతర్జాతీయ జలాల్లోకి ప్రవేశించిందని అధికారిక వర్గాలు వెల్లడించినట్లు ఇంగ్లీష్ మీడియాలో కథనాలు వచ్చాయి.

ఫిబ్రవరి 16 నుండి 25 వరకు మాత్రమే ఆ నౌక భారత అతిథి అని, అంతర్జాతీయ జలాల్లోకి ప్రవేశించిందని ఆ వర్గాలు తెలిపాయి. అదే సమయంలో ప్రమాదక సమయంలో ఆ నౌక ఎలాంటి సహాయాన్ని కోరలేదని వెల్లడించాయి.

## సమస్యలకు సైనిక చర్యలు పరిష్కారం కాదు

**మొదటిపేజీ తరువాయి** - దిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో గురువారం ఫిన్లాండ్ అధ్యక్షుడు అలెగ్జాండర్ స్టబ్‌తో కలిసి నిర్వహించిన సంయుక్త మీడియా సమావేశంలో మోదీ ఈ వ్యాఖ్యలు చేశారు. "ప్రస్తుతం ప్రపంచం అస్థిరత, అనిశ్చితి దశలో ఉంది. ఉక్రెయిన్ నుంచి పశ్చిమాసియా వరకు అనేక ప్రాంతాల్లో ఘర్షణలు కొనసాగుతున్నాయి. చట్టపరమైన వ్యవస్థ, సంభాషణ, రాజనీతిపై భారత్, ఫిన్లాండ్ నమ్మకం ఉంచుతున్నాయి" అని తెలిపారు.ఏ సమస్యకూ సైనిక ఘర్షణలతో పరిష్కారం రాదని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. ఉక్రెయిన్ యుద్ధమైనా, పశ్చిమాసియా సంక్షోభమైనా వీలైనంత త్వరగా ముగియాలని, శాంతి నెలకొల్పే ప్రతి ప్రయత్నానికి భారత్ మద్దతు ఇస్తుందని మోదీ తెలిపారు. అంతర్జాతీయ చట్టాలు, పరస్పర గౌరవం, శాంతియుత జీవనం ఆధారంగా పరిష్కారాలు కనుగొనాలని సూచించారు ప్రధాని.అదే సమయంలో భారత్ ఫిన్లాండ్ ద్వైపాక్షిక సంబంధాలను కొత్త దశకు తీసుకెళ్తున్నట్టు వెల్లడించారు మోదీ. డిజిటలైజేషన్, సస్టైనబిలిటీ రంగాల్లో వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని బలోపేతం చేస్తున్నామని చెప్పారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, 6జీ టెలికాం, క్లీన్ ఎనర్జీ, క్వాంటమ్ కంప్యూటింగ్ వంటి అత్యాధునిక రంగాల్లో కలిసి పనిచేయనున్నట్టు



తెలిపారు. ఆ భాగస్వామ్యం రెండు దేశాల మధ్య సాంకేతిక, ఆర్థిక సహకారానికి కొత్త ఉత్సాహాన్ని ఇస్తుందన్నారు.వాణిజ్యం, పెట్టుబడులు, సాంకేతిక మార్పిడి పెరగడానికి తాజా ఒప్పందాలు దోహదపడతాయని ప్రధాని పేర్కొన్నారు. ఫిన్లాండ్ కంపెనీలు భారత అభివృద్ధిలో ఇప్పటికే కీలక పాత్ర పోషించాయని గుర్తుచేశారు. ముఖ్యంగా నోకియా మొబైల్ ఫోన్లు, టెలికాం నెట్‌వర్క్‌లు కోట్లాది భారతీయులను అనుసంధానించాయని చెప్పారు. అదేవిధంగా ఫిన్లాండ్ ఆర్కిటెక్ట్‌ల సహకారంతో చెనాబ్ నది పై ప్రపంచంలోనే ఎత్తైన రైల్వే వంతెన నిర్మించామని వివరించారు. అసోంలోని నుమాలిగఢ్‌లో బాంబూ నుంచి బయోఎథనాల్ తయారు చేసే అతిపెద్ద రిఫైనరీని కూడా రెండు దేశాల భాగస్వామ్యంతో నిర్మించామని తెలిపారు. ఇవి గ్రీన్ టెక్నాలజీ రంగంలో సహకారానికి నిదర్శనాలని చెప్పారు.పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం ఇస్తూ ఈ ఏడాది వరల్డ్ సర్క్యులర్ ఎకానమీ ఫోరమ్‌ను భారత్‌లో ఫిన్లాండ్‌తో కలిసి నిర్వహించనున్నట్టు ప్రకటించారు. దీని ద్వారా సస్టైనబిలిటీపై కొత్త ఆలోచనలు, పెట్టుబడులు ఆకర్షించవచ్చని మోదీ ఆశాభావం వ్యక్తం చేశారు. అంతర్జాతీయ సవాళ్లను ఎదుర్కోవాలంటే గ్లోబల్ సంస్థల్లో సంస్కరణలు అత్యవసరమని కూడా ప్రధాని పేర్కొన్నారు. ఉగ్రవాదాన్ని అన్ని రూపాల్లో నిర్మూలించేందుకు దేశాలు కలిసికట్టుగా పనిచేయాలన్నారు.ఫిన్లాండ్ అధ్యక్షుడు స్టబ్ కూడా కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రపంచ వ్యవస్థ మార్పు దశలో ఉందని, గ్లోబల్ సౌత్ దేశాలు భవిష్యత్ దిశను నిర్ణయిస్తాయని తెలిపారు. భారత్‌కు ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో శాశ్వత సభ్యత్వం కల్పించాలంటూ బహిరంగ మద్దతు ప్రకటించారు. ఐక్యరాజ్యసమితి భద్రతామండలిలో భారత్‌కు స్థానం అత్యంత అవసరమని అన్నారు.

## ఈవీఎం గోడౌన్‌ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అంకిత్ ఐఏఎస్

### మూడు నెలలకు ఒకసారి భద్రతా తనిఖీలు: కలెక్టర్




**కొత్తగూడెం కార్పొరేషన్, మార్చి 5 (వార్త సంధ్య) :** ఆర్డీవో కార్యాలయం ప్రాంగణంలో ఉన్న ఈవీఎం గోడౌన్‌ను జిల్లా కలెక్టర్ అంకిత్ ఐఏఎస్ గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు ఈవీఎంల భద్రతకు సంబంధించి ప్రతి మూడు నెలలకు ఒకసారి తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఇందులో భాగంగా గురువారం ఈవీఎం గోడౌన్‌ను సందర్శించి అక్కడి పరిస్థితులను పరిశీలించినట్లు చెప్పారు. తనిఖీలో భాగంగా ఈవీఎం, వీవీ ప్యాట్ యంత్రాలు భద్రపరిచిన గదులను పరిశీలించడంతో పాటు సీసీ కెమెరా గదిలో కెమెరాల పనితీరును కూడా తనిఖీ చేశారు. గోడౌన్ పరిసర ప్రాంతాన్ని ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని, అనుమతి లేనిదే ఎవరినీ లోపలికి అనుమతించరాదని అధికారులకు మరియు భద్రతా సిబ్బందికి సూచించారు. అనంతరం తనిఖీ రిజిస్టర్లపై సంతకం చేశారు. ఈ తనిఖీలో కొత్తగూడెం తహసీల్దార్ పుల్లయ్య, ఎన్నికల సూపరింటెండెంట్ రంగ ప్రసాద్, డీఎల్ఎంటీ సాయికృష్ణ, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు నోముల రమేష్ (బీజేపీ), జయశ్రీలక్ష్మి (కాంగ్రెస్), రాంబాబు (హమ్ ఆప్ పార్టీ), ఎల్. బాలరాజు (సీపీఎం), ఏ. సత్యనారాయణతో పాటు ఎన్నికల సిబ్బంది నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# సాయి బాబా గుడి ఎదురుగా యదేచ్ఛగా ఫుట్పాత్ ఆక్రమణలు

### నాడు బడ్డీలు, నేడు కంటైనర్

### ప్రధాన రహదారిపైకి చొచ్చుకువచ్చిన వ్యాపార నిర్మాణాలు

### అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్న వ్యాపారులు

### బాటసారులకు, స్కూల్ విద్యార్థులకు ఇబ్బందులు

### ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోని అధికారులు

### ఆర్అండ్ బీ శాఖ అధికారులు జర ఇటు చూడరా...?

**మణుగూరు మున్సిపాలిటీ, మార్చి 05(వార్త సంధ్య) :** సాయి బాబా గుడి ఎదురుగా యదేచ్ఛగా అడ్డగోలుగా ఫుట్‌పాత్ ఆక్రమణలు సాగుతున్నాయి. ఆ సెంటర్ ప్రధాన రహదారిపై నలువైపులా బడ్డీలు, కంటైనర్ లు విస్తరించాయి. ఫుట్పాత్ రోడ్డును ఆక్రమణలు సాగిస్తూ వ్యాపారం చేస్తున్నారు. దీంతో సాయినగర్ బస్ స్టేజి వద్ద నిత్యం రద్దీగా ఉండే ఆ ఏరియాలో ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. ఇదేమని ప్రశ్నించే అధికారులు లేకపోవడంతో అడిగేదెవరంటూ షాపుల నిర్వహకులు అక్రమ నిర్మాణాలను చేపట్టారు.

**రద్దీగా ప్రాంతం...**



సాయి నగర్ ఏరియాలో, ఓవైపు గవర్న మెంట్ హాస్పిటల్, కోర్టు ఉండటంతో అక్కడకు వచ్చే ప్రజలతో ప్రధాన ప్రాంతం రద్దీగా ఉంటుంది.మరో వైపు వాహనాల రాకపోకలు సాగుతుంటాయి. కొన్నేళ్ల క్రితం ఆర్అండ్‌బీ శాఖ రోడ్డు పనులను చేపట్టింది. ఇక్కడ ఉన్న స్టేట్ హైవేపై రోడ్డు వెడల్పు చేయగా డివైడర్‌ను కూడా నిర్మించింది. రహదారికి ఆనుకుని ఉన్న ఫుట్పాత్ పై వ్యాపారస్థులు ఆక్రమించు కుని వ్యాపారాలు సాగిస్తున్నాయి. దుకాణాలు



రహదారిపైకి చొచ్చుకు రావడం, బాటసారులకు నడిచే దారి లేక అవస్థలు పడుతున్నారు. రోడ్డుకు అడ్డంగా వ్యాపారులు నిర్మాణాలు చేపట్టి మరీ వ్యాపారాలు సాగుతున్నాయి. దీంతో రహదా రిపైకి వచ్చే వాహనాలు వేగంగా వెళ్లడం తో బాటసారులు, విద్యార్థులు నడిచే అవకాశం లేకపోవడంతో ప్రమాదాలకు గురవుతున్నారు. ఇప్పటికైనా అధికారు లు మేల్కొని అక్రమ నిర్మాణాలను తొలగించి, ఫుట్పాత్ అక్రమణాలను అరికట్టాలని మండల ప్రజలు కోరుతు న్నారు.

## త్వరలో వీ-హబ్ ప్రారంభం..

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

### రంగంపల్లి లోని వీ-హబ్ ను పరిశీలించిన జిల్లా కలెక్టర్



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, మార్చి 05( వార్త సంధ్య) :** రంగంపల్లి లో నూతనంగా నిర్మించిన వీ-హబ్ కేంద్రం ను త్వరలో ప్రారంభించనున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి మండలం రంగంపల్లి లో నూతనంగా నిర్మిస్తున్న వీ-హబ్ కేంద్రం ను పరిశీలించారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ..వీ-హబ్ కేంద్రం నూతన భవన నిర్మాణ పనులు పూర్తయ్యాయని, వీ-హబ్ నిర్వహణకు అవసరమైన ఫర్నీచర్ కూడా వచ్చిందని అన్నారు. వీ-హబ్ కేంద్రం ద్వారా జిల్లాలోని వివిధ మహిళలకు వ్యాపార రంగంలో అవసరమైన నైపుణ్య శిక్షణ అందించడం జరుగుతుందని అన్నారు. వీ-హబ్ కేంద్రం ను త్వరలో ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట డి.ఆర్.డి.ఓ. కాళిందిని, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మార్చి 6 నుంచి 15 వరకు ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్ నిర్వహణ...

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

### ప్రతీ కార్యాలయంలో ఉన్న పెండింగ్ ఫైల్స్ 10 రోజులలో క్లియర్ చేయాలి

### 99 రోజుల కార్యాచరణ పై జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, మార్చి 05( వార్త సంధ్య ) :** మార్చి 6 నుంచి 15 వరకు గ్రామాలు, అర్బన్ ప్రాంతాలలో ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ చేపట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో 99 రోజుల కార్యాచరణ అమలు పై జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, డిసిపి రాం రెడ్డి తో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, మార్చి 6 నుంచి జూన్ 12 వరకు ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా 99 రోజుల ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తుందని, ఇందులో భాగంగా ముందస్తుగా మార్చి 6 నుంచి 15 వరకు పారిశుధ్య నిర్వహణ , ఫైల్ క్లీయరెన్స్ అంశాల పై ప్రాధాన్యతతో కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. గ్రామాలు, పట్టణాలలో మాత్రమే కాకుండా ప్రతి ప్రభుత్వ కార్యాలయాల్లో కూడా పారిశుధ్య డ్రైవ్ చేపట్టాలని, పాత ఫర్నీచర్ తొలగించాలని, దీన్ని పై ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తామని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాలలో పెండింగ్ ఉన్న ఫైల్స్ 10 రోజులలో క్లియర్ చేయాలన్నారు. పంచాయతీ, మున్సిపల్ శాఖ అధికారులు 10 రోజుల పాటు



ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ నిర్వహించాలని , ఉదయం డిఎల్ పిఓ, ఎంపిఓ, పంచాయతీ కార్యదర్శుల, మున్సిపల్ కమిషనర్ ఫీల్డ్ లెవల్ లో తనిఖీలు నిర్వహిస్తూ ఎక్కడా రోడ్డు పై చెత్త లేకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. వార్డు సభ్యులు, సర్పంచ్, మున్సిపల్ చైర్ పర్సన్, మేయర్ వంటి ప్రజాప్రతినిధులు పూర్తి స్థాయిలో భాగస్వామ్యం చేయాలని అన్నారు. పబ్లిక్ ప్లేసెస్ పారిశుధ్యం పట్ల అత్యంత ప్రాధాన్యత కల్పించి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. పారిశుధ్య డ్రైవ్ అనంతరం కూడా స్థానిక సంస్థల అధికారులు రెగ్యులర్ గా పారిశుధ్యం పై ఫోకస్ పెట్టాలని, ప్రతివారం గ్రామం, అర్బన్ ప్రాంతాలలో జరుగుతున్న పారిశుధ్య నిర్వహణ పట్ల రిపోర్టు అందించాలని కలెక్టర్ ఆదేశించారు. 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ప్రతి వారం ఒక శాఖకు సంబంధించిన కార్యక్రమాలు ఉంటాయని కలెక్టర్ తెలిపారు. హెల్త్, సంక్షేమం, చైల్డ్ సేఫ్టీ, వ్యవసాయ, విద్యా, యువత స్పోర్ట్స్, మహిళా సంక్షేమం, పర్యావరణ వంటి అంశాలకు సంబంధించి ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. ప్రభుత్వం జారీ చేసిన షెడ్యూల్ ప్రకారం కార్యక్రమాలు విజయవంతంగా చేసేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ప్రత్యేక సమావేశాలకు నిర్ణయించిందన్నారు. ఏప్రిల్ 2న గ్రామ స్థాయిలో, ఏప్రిల్ 16న మండల స్థాయిలో, మే 2న నియోజకవర్గ స్థాయిలో, మే 22న జిల్లా స్థాయిలో, జూన్ 2న రాష్ట్ర స్థాయి సమావేశం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో ప్రభుత్వం అమలు చేసే వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించి ప్రజలకు వివరించాలని అన్నారు. ప్రతి శాఖ పరిధిలో చివరి దశలో ఉన్న పనులను పూర్తి చేసి 99 రోజుల కార్యాచరణలో భాగంగా ప్రారంభించాలని కలెక్టర్ సూచించారు.విద్యుత్ శాఖకు సంబంధించి సోలార్ ప్యానెల్ ఏర్పాటు గురించి రైతులు, గృహ వినియోగదారులకు సంబంధించి విస్తృతంగా అవగాహన కల్పించాలని ప్రత్యేక అధికారులు వారంలో ఒక రోజైనా క్షేత్రస్థాయిలో పాఠశాలలు పరిశీలించి విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కాళిందిని , జిల్లా సహకార అధికారి శ్రీ మాల, జడ్పీ సీఈఓ నరేందర్, జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్, సంబంధిత అన్ని శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇండియన్ ఎయిర్ ఫోర్స్, అగ్నివీర్ ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

### మార్చి 10 లోపు ఆసక్తి గల యువత దరఖాస్తు చేసుకోవాలి



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, మార్చి 05( వార్త సంధ్య ) :** పెద్దపల్లి జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులు అవకాశాన్ని ఇండియన్ ఎయిర్ఫోర్స్ ,అగ్నివీర్ లో ఉద్యోగం ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీ హర్ష గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇండియన్ ఎయిర్ ఫోర్స్ వారు రెండు రకాల నోటిఫికేషన్ విడుదల చేశారు అని మొదటిది ఆంధ్రప్రదేశ్ ,తెలంగాణ రాష్ట్రాల నుంచి ఉత్సాహంగా ఉన్న అభ్యర్థులకు ఈనెల 9వ తేదీన గుంటూరులో జరిగే అగ్ని వీర్ వాయు ఓపెన్ రిక్రూట్మెంట్ ర్యాలీ 2026 నకు సంబంధిత, అవసరమైన పత్రాలు తీసుకువెళ్లి ర్యాలీలో నేరుగా పాల్గొనే అవకాశం ఉందని కలెక్టర్ సూచించారు. మరొక నోటిఫికేషన్ అగ్ని వీర్ వాయు నందు అవివాహిత అభ్యర్థులు 2027 రిక్రూట్మెంట్ కోసం 22 సంవత్సరాల లోపు ఉన్న అభ్యర్థులు మాత్రమే సంబంధిత ఉద్యోగాల కోసం మార్చి 10 లోపల ఇండియన్ ఎయిర్ ఫోర్స్ రిక్రూట్మెంట్ వెబ్సైట్ ద్వారా లాగ్ ఇన్ అయి ఈనెల 10వ తేదీ లోపల రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, రెండు నోటిఫికేషన్ కూడా ఇంటర్మీడియట్ విద్యార్హత అని ఇతర వివరాలకు అగ్నివీర్ వాయు వెబ్సైట్ లేదా ఈ కింది మాధ్యమాల ద్వారా సంప్రదించవచ్చు https://iafrecruitment.edcil.co.in లేదా https://agnipathvayu.cdac.in క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి పూర్తి సమాచారం పొందవచ్చని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన మున్నూరు కాపు సంఘం



**పెద్దపల్లి, మంథని, మార్చి 05 (వార్త సంధ్య) :** మంథని మండలం లోని ఎక్లాస్ పూర్ గ్రామంలో మున్నూరు కాపు సంఘం తరుపున బాద్రపు లింగయ్య సతీమణి ఇటీవల మృతిచెందగా బాద్రపు గౌరమ్మ తొమ్మిదోవ రోజు సందర్భంగా వారి కుటుంబానికి గురువారం మున్నూరు కాపు సంఘం తరుపున 5 వేల రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎక్లాస్ పూర్ గ్రామ సర్పంచ్ బొడ్డు రజిత శ్రీనివాస్, మంథని మండల్ యూత్ అధ్యక్షులు దండే రాకేష్, ఎక్లాస్ పూర్ మున్నూరు కాపు సంగం అధ్యక్షులు ఎడ్ల లింగయ్య, ఉపాధ్యక్షులు బండి చంద్రశేఖర్, కార్యదర్శి రావుల స్వామి, బుద్దర్తి లక్ష్మణ్, బాద్రపు శ్రీనివాస్, బాద్రపు లక్ష్మణ్, ఎడ్ల శివయ్య ,మోతుకూరి రాజు, జోగు మల్లయ్య, బొడ్డు ఓదెలు తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల పై చర్యలుడ ఆక్రమణదారుల పై ఎందుకు లేవు ..?

### చర్ల తహసిల్దార్ చర్యల కారణంగా రెవిన్యూ వ్యవస్థపై నమ్మకం కోల్పోతున్న ప్రజలు

### రెవెన్యూ అధికారులే ప్రభుత్వ భూమిని కబ్జా చేయడం సిగ్గుచేటు

### ఆగ్రహం వ్యక్తం చేసిన బీఎస్పీ భద్రాచలం అధ్యక్షులు కొండా చరణ్




**భద్రాద్రి జిల్లా బ్యూరో, మార్చి 05 (వార్త సంధ్య):** చర్ల మండల కేంద్రంలో బీఎస్పీ మండల అధ్యక్షుడు పాయల మోహన్ రావు ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో భద్రాచలం నియోజకవర్గ అధ్యక్షుడు కొండా చరణ్ మాట్లాడారు. సాయిబాబా టెంపుల్ ప్రాంతంలో ఒక దివ్యాంగుల కుటుంబం వేసుకున్న ఫెన్సింగ్, రేకుల షెడ్డు ను తాసిల్దార్ శ్రీనివాస్ ఆదేశాలతో రెవెన్యూ అధికారులు కూల్చివేయడం అన్యాయమని ఖండించారు. 2021 లో కలెక్టర్ ఆదేశాలు ఉన్నప్పటికీ ఆ కుటుంబానికి ఇల్లు కల్పించలేదని, అదే సమయంలో శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయానికి చెందిన ప్రభుత్వ భూములను ఆక్రమించి ఇళ్లు నిర్మించి నివాసం ఉంటున్న వారిపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. ఈ ద్వంద్వ వైఖరి కారణంగా రెవెన్యూ వ్యవస్థపై ప్రజలు నమ్మకం కోల్పోతున్నారని అన్నారు. ఆ దివ్యాంగుల కుటుంబానికి ఇల్లు మంజూరు చేయాలని లేదా ఐదు సెంట్ల స్థలం ఇవ్వాలని, అలాగే ఆలయ భూములను ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో సామల ప్రవీణ్, ఎస్కే జే భాష, చాప భాస్కర్, సోయం శ్రీమూర్తులు, పడిగల వెంకట్, ధ్రువ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## బీటీపీఎస్ సిఎస్ఆర్ నిధులు నిర్వాసిత గ్రామాల అభివృద్ధికే వినియోగించాలి

### రోడ్లు, డ్రైనేజీలు, విద్యావైద్య సదుపాయాలు కల్పించాలి

### జిల్లా కలెక్టర్ అంకిత్ కు వినతి పత్రం సమర్పించిన ఆర్ మధుసూదన్ రెడ్డి



**భద్రాద్రి జిల్లా బ్యూరో, మార్చి 05 (వార్త సంధ్య) :** మణుగూరు బీటీపీఎస్‌కు సంబంధించిన సిఎస్ఆర్ నిధులను నిర్వాసిత గ్రామాల అభివృద్ధికే వినియోగించాలని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజా పంథా) మణుగూరు డివిజన్ కార్యదర్శి ఆర్. మధుసూదన్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కలెక్టర్ మణుగూరు పర్యటన సందర్భంగా ఆయనను కలిసి ఈ అంశంపై చర్చించి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ బీటీపీఎస్ నిర్మాణం కోసం నిర్వాసిత గ్రామాల ప్రజలు తమ భూములు ఇచ్చారని, అదే సమయంలో ప్లాంట్ నుండి వెలువడే కాలుష్యాన్ని భరిస్తూ పలు ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారని అన్నారు. అయితే నిర్వాసిత గ్రామాల అభివృద్ధికి వినియోగించాల్సిన బీటీపీఎస్ సిఎస్ఆర్ నిధులను ఇతర ప్రాంతాలకు మళ్లించడం వల్ల ఆయా గ్రామాల్లో అభివృద్ధి నిలిచిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. నిర్వాసిత గ్రామాల్లో రోడ్లు, డ్రైనేజీలు, విద్యా, వైద్య, విద్యుత్తు, త్రాగునీటి వంటి మౌలిక సదుపాయాలను తక్షణమే కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఇప్పటికైనా ప్రభుత్వం మరియు సంబంధిత అధికారులు నిర్వాసిత గ్రామాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి బీటీపీఎస్ సిఎస్ఆర్ నిధులను ఆ గ్రామాల అభివృద్ధికే వినియోగించాలని అన్నారు. లేకపోతే తమ పార్టీ ఆధ్వర్యంలో ప్రజా సంస్థలను కలుపుకుని పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

# బకాయిలు చెల్లించని డిఫాల్ట్ రైస్ మిల్లర్ల పై క్రిమినల్ కేసులు నమోదు..

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

### పెండింగ్ సిఎంఆర్ రైస్ బకాయిల పై సంబంధిత రైస్ మిల్లర్లతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, మార్చి 05( వార్త సంధ్య):** బకాయిలు చెల్లించని డిఫాల్ట్ రైస్ మిల్లర్ల పై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష హెచ్చరించారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో పెండింగ్ సిఎంఆర్ రైస్ బకాయిల పై డిసిపి రాం రెడ్డి, అదనపు కలెక్టర్ డి.వేణ తో కలిసి సంబంధిత రైస్ మిల్లర్లతో సమీక్ష నిర్వహించారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ అనేక సార్లు గడువు ఇచ్చినప్పటికీ సిఎంఆర్ లక్ష్యం మేరకు బియ్యం ఇవ్వని రైస్ మిల్లర్లకు విధించిన జరిమానా రుసుము శనివారం నాటికి చెల్లించాలని లేనిపక్షంలో క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. ఖరీఫ్ ,రబీ సీజన్ సంబంధించి రికార్డుల మీద ఉన్న ధాన్యం మిల్లులు లో కనిపించడం లేదని, దీనికి సంబంధించి మిల్లర్ల నుంచి ధాన్యానికి సంబంధించిన బకాయిలు వసూలు చేస్తున్నట్లు తెలిపారు. బకాయిలు చెల్లించని మిల్లర్ల పై



క్రిమినల్ కేసులు నమోదు చేయడంతో పాటు బ్లాక్ లిస్టులో పెడతామని కలెక్టర్ హెచ్చరించారు. డిఫాల్టర్లుగా గుర్తించడం విలువలకు సంబంధించి ఓనర్లు, డైరెక్టర్, లీజు దారులు, కుటుంబ సభ్యుల ఆస్తులపై లావాదేవీలు జరగకుండా కట్టడి చేస్తామని అన్నారు. డిసిపి రాంరెడ్డి మాట్లాడుతూ, రైస్ మిల్లర్లు డిఫాల్టర్లుగా మారితే నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేస్తామని, అనవసరంగా జైలు కు వెళ్ళాల్సి వస్తుందని, అటువంటి పరిస్థితి తెచ్చుకోకుండా బకాయిలు సకాలంలో చెల్లించాలని అన్నారు. ఈ సమావేశంలో పెద్దపల్లి ఆర్డీవో గంగయ్య, ఎసిపి రమేష్ పౌరసరఫరాల శాఖ అధికారి శ్రీనాథ్, రైస్ మిల్లర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతంగా కొనసాగుతున్న ఇంటర్మీడియట్ పరీక్షలు



**భద్రాద్రి జిల్లా బ్యూరో, మార్చి 05 (వార్త సంధ్య) :** జిల్లాలో ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు ప్రశాంతంగా కొనసాగుతున్నట్లు జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి వెంకటేశ్వర్లు తెలిపారు. గురువారం జిల్లాలోని 37 పరీక్షా కేంద్రాలలో గణితశాస్త్రం పేపర్×దీ, జూలజీ పేపర్× మరియు హిస్టరీ పేపర్× సిద్ధాంత పరీక్షలు ఎటువంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా సాఫీగా నిర్వహించబడ్డాయని తెలిపారు . జిల్లాలో మొత్తం 8,640 మంది విద్యార్థులకు పరీక్షలకు హాజరు కావాల్సి ఉండగా, అందులో 8,219 మంది విద్యార్థులు హాజరయ్యారని, 421 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు తెలిపారు. పరీక్షల సమయంలో ఎటువంటి మాల్‌ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదని చెప్పారు. పరీక్షల నిర్వహణకు అన్ని కేంద్రాలలో అవసరమైన ఏర్పాట్లు పూర్తిగా చేపట్టినట్లు తెలిపారు. తదుపరి రోజు నిర్వహించే పరీక్షల కోసం కూడా అన్ని ఏర్పాట్లు సిద్ధంగా ఉన్నట్లు జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి వెంకటేశ్వర్లు తెలిపారు.

RNI TGTEL/25/A5065



## బాధితుడి వద్దకే వెళ్లి ఎఫ్ఐఆర్ నమోదు చేసిన బయ్యారం ఎస్ఐ

**బాధితులకు న్యాయం అందించేందుకు పోలీసులు ఎప్పుడూ సిద్ధంగా ఉంటాం**

**బయ్యారం ఎస్ఐ తిరుపతి ....**




**మహబూబాబాద్ జిల్లా బ్యూరో, మార్చి 05 (వార్త సంధ్య) :** పోలీస్ స్టేషన్‌కు రావలేని స్థితిలో ఉన్న బాధితుడి వద్దకే వెళ్లి ఎఫ్ఐఆర్ నమోదు చేసిన ఘటన మహబూబాబాద్ జిల్లా బయ్యారం పోలీస్ స్టేషన్ పరిధి లో చోటుచేసుకుంది. బయ్యారం గ్రామానికి చెందిన రాయల సతీష్ గాయపడిన కారణంగా పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు ఇవ్వలేని పరిస్థితిలో ఉన్నాడు. విషయం తెలుసుకున్న బయ్యారం ఎస్.ఐ తిరుపతి స్వయంగా సంఘటన స్థలానికి వెళ్లి బాధితుడిని పరామర్శించి ఫిర్యాదు స్వీకరించారు. బాధితుడికి న్యాయం ఆలస్యం కాకుండా ఉండేందుకు సంఘటన స్థలంలోనే ఆన్‌సైట్ ఎఫ్ఐఆర్ నమోదు చేసి బిఎన్ఎస్ చట్టం కింద కేసు నమోదు చేశారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు వచ్చినా పోలీసులు ఎప్పుడూ అందుబాటులో ఉంటారని ఈ ఘటన స్పష్టంచేసింది.

## చదలవాడ కమల విష్ణు గారి జ్ఞాపకార్థం

## చిన్నారులకు అన్నదానం మానవత్వాన్ని చాటిన ముప్పన పద్మ



**తిరువూరు మార్చి 05 (వార్తసంధ్య) :** యన్‌టీఆర్ జిల్లా తిరువూరు పట్టణంలో మానవత్వాన్ని ప్రతిబింబించే విధంగా ఒక సేవా కార్యక్రమం జరిగింది. తిరువూరు ఎంపీడీఓ కార్యాలయంలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తూ అకాల మరణం చెందిన చెదలవాడ కమల విష్ణు గారి జ్ఞాపకార్థం ఆయన అక్క ముప్పన పద్మ ప్రత్యేకంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. తిరువూరు బైపాస్ రోడ్డులో సూర్యా రెస్టారెంట్ సమీపంలో ఉన్న పరిపూర్ణ బాలల ఆశ్రమంలో ఈ కార్యక్రమం జరిగింది. ఆశ్రమంలో నివసిస్తున్న చిన్నారులకు ప్రేమతో అన్నదానం చేసి, వారి తోడ్పాటుతో విష్ణు గారి సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ఆశ్రమంలోని చిన్నారులు చదలవాడ కమల విష్ణు గారి ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమం ద్వారా విష్ణు గారి కుటుంబ సభ్యులు సమాజానికి సేవ చేయాలనే మంచి సందేశాన్ని అందించారు. ముప్పన పద్మ ఈ సందర్భంగా మాట్లాడుతూ, తన తమ్ముడు కమల విష్ణు ఎప్పుడూ ఇతరులకు సహాయం చేయడాన్ని ఇష్టపడేవారని, ఆయన జ్ఞాపకార్థంగా చిన్నారులకు సేవ చేయడం తనకు ఆనందాన్ని కలిగించిందని తెలిపారు. ఈ సేవా కార్యక్రమాన్ని అభినందిస్తూ పరిపూర్ణ బాలల ఆశ్రమ నిర్వాహకులు సిరికొండ నాగేశ్వరరావు, వరలక్ష్మి చదలవాడ విష్ణు గారి కుటుంబ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సమాజంలో ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత మందికి ప్రేరణగా నిలుస్తాయని వారు పేర్కొన్నారు.

## రెవెన్యూ పరిధిలో పెండింగ్ ఫైల్స్ క్లియర్ చేయాలి...

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**జనగణన,ఎస్ఐఆర్ కార్యక్రమ అమలు పై శ్రద్ధ పెట్టాలి**

**రెవెన్యూ శాఖ పై అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, మార్చి 05( వార్త సంధ్య) :** రెవెన్యూ పరిధిలో పెండింగ్ ఫైల్స్ క్లియర్ చేసేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అదనపు కలెక్టర్ డి. వేణు తో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, షెడ్యూల్ ప్రకారం 99 రోజుల కార్యాచరణ రెవెన్యూ శాఖ లో అమలు చేయాలని అన్నారు. రెవెన్యూ శాఖలో ఎక్కడ కూడా పెండింగ్ దరఖాస్తులు లేకుండా చూడాలని అన్నారు. మార్చి 6 నుంచి వచ్చే దరఖాస్తులు మరో 15 రోజుల లోగా డిస్పోస్ కావాలని అన్నారు. డిజిటల్ పద్ధతిలో జనగణన కార్యక్రమం ఉంటుందని, ఏప్రిల్, మే నెలలో హౌజ్ లిస్టింగ్ కార్యక్రమం నిబంధనల ప్రకారం పూర్తి చేసేందుకు ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఓటర్ జాబితా సంబంధించి ఎస్ఐఆర్ అమలు ఎన్నికల కమిషన్ తెలంగాణ రాష్ట్రంలో చేపట్టిందని, దీనిని కట్టుదిట్టంగా అమలు చేసేందుకు అవసరమైన ప్రిపరేటరీ పనులు పూర్తి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారులు బి.గంగయ్య, సురేష్ , కలెక్టరేట్ ఏవో బండి ప్రకాష్,తహసిల్దార్ లు, సంబంధిత శాఖల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## ఆర్రివ్ - అలీవ్ కార్యక్రమ నిర్వహణకు సన్నద్ధం కావాలి...

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**ఏప్రిల్ 13 నుంచి ఏప్రిల్ 18 వరకు నిర్వహణ**

**రోడ్డు భద్రతా ప్రమాణాల పై అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, మార్చి 05( వార్త సంధ్య ) :** రోడ్డు ప్రమాదాల నియంత్రణే లక్ష్యంగా అర్రివ్ – అలీవ్ థీమ్ తో చేపడుతున్న కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు సన్నద్ధం కావాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో రోడ్డు భద్రతా ప్రమాణాల పై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నియంత్రణ లక్ష్యంగా జిల్లాలో చేపట్టిన పలు కార్యక్రమాలు మంచి ఫలితాలు ఇస్తున్నాయని, గత సంవత్సరంతో పోల్చితే ప్రమాదాల సంఖ్య గణనీయంగా తగ్గాయని, ఇదే దిశగా అధికారులు మరింత మెరుగ్గా పని చేయాలని కలెక్టర్ ఆదేశించారు. 99 రోజుల కార్యాచరణలో భాగంగా అర్రివ్ – అలీవ్ పేరిట ప్రభుత్వం ఏప్రిల్ 13 నుంచి ఏప్రిల్ 18 వరకు ప్రత్యేక కార్యక్రమాల నిర్వహణకు నిర్ణయించిందని, మన పెద్దపల్లి జిల్లాలో ఈ కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించేందుకు అధికార యంత్రాంగాన్ని పూర్తి స్థాయిలో సన్నద్ధం చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. రహదారుల మీద ప్రమాదాలు జరిగితే 10 నిమిషాల వ్యవధిలో అంబులెన్స్ వచ్చే విధంగా వ్యవస్థ ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో ఈఈ ఆర్&బీ భావ్ సింగ్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.ప్రమోద్ కుమార్, ట్రాఫిక్ పోలీసులు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణకు అదనంగా ఐపీఎస్ అధికారులను కేటాయించండి..

**కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాకు**

**సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి**

**మావోయిస్టుల లొంగుబాటు...**

**పునరావాసంపై కేంద్ర మంత్రితో చర్చలు**



**హైదరాబాద్ సిటీ ప్రతినిధి (వార్త సంధ్య) మార్చి 5 :** తెలంగాణ రాష్ట్ర అవసరాలకు అనుగుణంగా ఐపీఎస్ అధికారుల సంఖ్యను కేటాయించాలని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాకు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాతో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి బుధవారం రాత్రి భేటీ అయ్యారు. రాష్ట్ర విభజన అనంతరం 2016లో మొదటి క్యాడర్ రివ్యూ జరిగిందని... 2021లో జరగాల్సిన క్యాడర్ రివ్యూ చాలా ఆలస్యంగా 2025లో జరిగిందన్నారు. ఆ సమయంలోనూ కేవలం 7 గురు ఐపీఎస్ అధికారులను మాత్రమే తెలంగాణకు కేటాయించారని సీఎం వివరించారు. దేశంతో పాటు తెలంగాణ రాష్ట్రం సైబర్ నేరాలు, డ్రగ్స్, వైట్ కాలర్ నేరాలు సహా ఇతర అనేక ఆధునిక సవాళ్లను ఎదుర్కొంటోందని సీఎం తెలిపారు. హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజిగిరి కమిషనరేట్ల పునర్వ్యవస్థీకరణ, ఫ్యూచర్ సిటీ కమిషనర్, హైదరాబాద్ నగరంలో భారీగా పెరుగుతున్న జనాభా నేపథ్యంలో పెద్ద సంఖ్యలో ఐపీఎస్ అధికారుల అవసరం ఉందని కేంద్ర మంత్రి అమిత్ షాకు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. మూడో క్యాడర్ రివ్యూను నిర్దేశిత 2026 సంవత్సరంలోనే చేపట్టాలని కేంద్ర మంత్రికి సీఎం విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం 83 ఐపీఎస్ అధికారులు రాష్ట్రంలో ఉన్నారని... ఆ సంఖ్యను 103కు పెంచి కేటాయించాలని సీఎం కోరారు. అనంతరం మావోయిస్టుల లొంగుబాటుపై కేంద్ర మంత్రి అమిత్ షా... ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి చర్చించారు. ఇటీవల మావోయిస్టు అగ్ర నాయకుల లొంగుబాటు, వారి పునరావాసం అంశాలు వారి మధ్య చర్చకు వచ్చాయి. గత రెండేళ్లలో తెలంగాణ పోలీసింగ్లో గణనీయమైన మార్పులు వచ్చాయని సీఎం తెలిపారు. రాష్ట్రంలో 591 మంది మావోయిస్టులు ఆయుధాలను వీడి జనజీవన స్రవంతిలో కలిసిన విషయాన్ని కేంద్ర మంత్రి అమిత్ షా దృష్టికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకెళ్లారు. ఇటీవల కాలంలో పలువురు మావోయిస్టు అగ్రనేతలు కూడా సాధారణ జీవితం గడిపేందుకు ముందుకు వచ్చారని, వారికి నిబంధనల ప్రకారం అందజేస్తున్న పరిహారం, పునరావాసం విషయాలను కేంద్ర మంత్రికి సీఎం తెలియజేశారు. రాష్ట్రంలో వెనుకబడిన ప్రాంతాల్లో అభివృద్ధి పనులకు కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయించి సహకరించాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు. సమావేశంలో ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ సెక్రటరీ వి.శేషాద్రి, రాష్ట్ర డీజీపీ బి. శివధర్ రెడ్డి, ఇంటెలిజెన్స్ అడిషనల్ డీజీపీ విజయ్ కుమార్, ఎస్ఐబి ఐజీపీ బి. సుమతి పాల్గొన్నారు.

# మణుగూరులో జిల్లా కలెక్టర్ సుడిగాలి పర్యటన

**ప్రభుత్వ సంస్థల్లో ఆకస్మిక తనిఖీలు...**

**విద్యార్థుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట**

**నాణ్యమైన భోజనం అందించడం అందరి బాధ్యత**

**విధి నిర్వహణలో నిర్లక్ష్యం సహించము**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్ ఐఏఎస్**



**భద్రాద్రి జిల్లా బ్యూరో, మార్చి 05 (వార్త సంధ్య) :** జిల్లా కలెక్టర్ అంకిత్ గురువారం మణుగూరు మండలంలో సుడిగాలి పర్యటన నిర్వహించి పలు ప్రభుత్వ సంస్థల్లో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీలలో భాగంగా మణుగూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఆశ్రమ గిరిజన ఉన్నత పాఠశాల, గుండు సింగారం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రం, ప్రభుత్వ గిరిజన మోడల్ ప్రాథమిక పాఠశాలను సందర్శించి అక్కడి పరిస్థితులను సమగ్రంగా పరిశీలించారు. మణుగూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని తనిఖీ చేసిన కలెక్టర్ ఆసుపత్రిలోని వార్డులు, ఔషధ నిల్వ గది, మందుల సరఫరా విధానం, ఔట్‌పేషంట్ విభాగం, సిబ్బంది హాజరు వివరాలను పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చిన రోగులతో మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవలపై వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగుల పట్ల సేవాభావంతో వైద్య సేవలు అందించాలని సూచించారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించిన సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆసుపత్రిలో 24 గంటలు వైద్యులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, ఆసుపత్రి ఆవరణాన్ని పరిశుభ్రంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. అనంతరం కలెక్టర్ మణుగూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు ఆశ్రమ గిరిజన ఉన్నత పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని తరగతి గదులు, కంప్యూటర్ ల్యాబ్, కిచెన్ షెడ్, స్టోర్ రూమ్‌లను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి వారికి అందుతున్న సౌకర్యాలు, బోధన విధానం గురించి తెలుసుకున్నారు. కిచెన్ షెడ్‌లో ఆహార తయారీ విధానాన్ని పరిశీలించి మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా అనే విషయాన్ని ఆరా తీశారు. స్టోర్ రూమ్‌లో నిల్వ ఉంచిన బియ్యం, పప్పులు మరియు ఇతర ఆహార పదార్థాల నాణ్యతను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడిన కలెక్టర్ వారు పరీక్షలకు ఎలా సిద్ధమవుతున్నారో అడిగి తెలుసుకున్నారు. గత సంవత్సరం ఫలితాల వివరాలు తెలుసుకొని ఈ ఏడాది 100 శాతం ఉత్తీర్ణత సాధించేలా విద్యార్థులు కృషి చేయాలని సూచించారు. విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనంలో నాణ్యతతో పాటు పరిశుభ్రత తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని, వారికి నాణ్యమైన ఆహారం అందించడం మన అందరి బాధ్యత అని పేర్కొన్నారు. విద్యార్థులకు అందించే ఆహారం విషయంలో ఎటువంటి లోటుపాట్లు తలెత్తినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గిరి యూనిట్ ద్వారా సరఫరా అవుతున్న చిక్కీలను స్వయంగా రుచి చూసి వాటి నాణ్యతను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే విద్యార్థులకు సిద్ధం చేసిన మధ్యాహ్న భోజనాన్ని కూడా రుచి చూసి ఆహార నాణ్యతపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఆశ్రమ గిరిజన ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహిస్తున్న ప్రాథమిక పాఠశాలను కూడా కలెక్టర్ తనిఖీ చేశారు. అక్కడి తరగతి గదులు, విద్యార్థుల హాజరు, బోధన విధానం మరియు అందిస్తున్న సౌకర్యాలను పరిశీలించారు. చిన్నారులతో మాట్లాడి వారికి పాఠాలు ఎలా బోధిస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు ప్రాథమిక స్థాయి నుంచే మంచి విద్య అందేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. గుండు సింగారం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రం మరియు ప్రభుత్వ గిరిజన మోడల్ ప్రాథమిక పాఠశాలలను కూడా కలెక్టర్ పరిశీలించారు. అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు అందిస్తున్న సౌకర్యాలు, పోషకాహారం పంపిణీ విధానం, పిల్లల హాజరు వివరాలను అడిగి తెలుసుకున్నారు. కేంద్రంలోని వంటగది, స్టోర్ రూమ్, త్రాగునీటి సదుపాయం, పరిశుభ్రత పరిస్థితులను సమగ్రంగా పరిశీలించారు. స్టోర్ రూమ్‌లో నిల్వ ఉంచిన బియ్యం, పప్పులు, గుడ్లు మరియు ఇతర ఆహార పదార్థాల నాణ్యతను తనిఖీ చేసి గుడ్ల పరిమాణాన్ని పరిశీలించారు. పిల్లలకు అందించే పోషకాహారం మెనూ ప్రకారం సమయానికి అందుతున్నదా అనే విషయాన్ని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అలాగే కేంద్రంలో చిన్నారులకు అందిస్తున్న ప్రీ-స్కూల్ విద్యా కార్యక్రమాలు, ఆటపాటల ద్వారా బోధన విధానాన్ని కూడా పరిశీలించారు. పిల్లలకు పోషకాహారం నాణ్యంగా, పరిశుభ్రంగా అందేలా, కేంద్రం పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి స్వర్ణలత లేనినా, ప్రధానోపాధ్యాయురాలు మహాలక్ష్మి, వైద్యులు, ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి, ఉపాధ్యాయులు విద్యార్థులు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఈ నెల 8 నుండి గచ్చిబౌలి హాకీ స్టేడియం లో

# నిర్వహిస్తున్న ఉమెన్ వరల్డ్ హాకీ కప్ -2026

**క్వాలిఫైయింగ్ టోర్నమెంట్ పై ఎల్ బి స్టేడియం నందు నేడు ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో రాష్ట్ర క్రీడా, యువజన సర్వీసులు, పశు సంవర్ధక, మత్స్య శాఖా మంత్రివర్యులు వాకిటి శ్రీహరి మాట్లాడారు**




**హైదరాబాద్ సిటీ ప్రతినిధి ( వార్త సంధ్య) మార్చి 5 :** ఈ ప్రెస్ మీట్ నందు రాష్ట్ర క్రీడా సాధికార సంస్థ చైర్మన్ కె శివ సేనా రెడ్డి, సోని బాల మాయాదేవి, ఇతర క్రీడాధికారులు పాల్గొన్నారు.

**మంత్రివర్యులు వాకిటి శ్రీహరి మాట్లాడిన పాయింట్స్ :**

గ్లోబల్ సిటీగా గుర్తింపు పొందుతున్న హైదరాబాద్ మరో ప్రతిష్ఠాత్మక అంతర్జాతీయ క్రీడా ఈవెంట్‌కు ఆతిథ్యం ఇవ్వబోతోంది. హాకి లో దేశానికి ప్రపంచస్థాయి గుర్తింపు తెచ్చిన ధ్యాన్ చంద్ స్ఫూర్తితో తెలంగాణ ప్రభుత్వ క్రీడా శాఖ ఆధ్వర్యంలో ఫెడరేషన్ ఇంటర్నేషనల్ హాకీ వరల్డ్ క్వాలిఫై వుమెన్ హాకీ టోర్నమెంట్ 2026 నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేసాము. మార్చి 8 నుంచి 14 వరకు జరిగే ఈ పోటీలు గచ్చిబౌలిలోని గచ్చిబౌలి హాకీ స్టేడియంలో జరుగనున్నాయి. ఈ టోర్నమెంట్‌లో భారత్‌తో పాటు ఆస్ట్రియా, ఇంగ్లాండ్, ఇటలీ, కొరియా, స్కాట్లాండ్, ఉరుగ్వే,వేల్స్ జట్లు పాల్గొంటున్నాయి. ఈ జట్లు ఇప్పటికే హైదరాబాద్ చేరుకుని, గచ్చిబౌలి లో అంతర్జాతీయ ప్రమాణాలతో ఏర్పాటు చేసిన ఆస్ట్రో టర్ఫ్ మైదానంలో ప్రాక్టీస్ చేస్తున్నాయి. మహిళల వరల్డ్ కప్ హాకీ క్వాలిఫైయర్స్ 2026 కి ఈ పోటీలు కీలకంగామారనున్నాయి. టోర్నమెంట్‌ను లోటుపాట్లు లేకుండా నిర్వహించేందుకు తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ అన్ని సదుపాయాలను సమకూర్చింది. క్రీడాకారుడు అయిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి ఆదేశాలతో గచ్చిబౌలి నందు అంతర్జాతీయ ప్రమాణాలతో ఆస్ట్రోటర్ఫ్ మైదానం, హై సెక్యూరిటీ, ఆధునిక సదుపాయాలు, క్రీడాకారులకు అత్యుత్తమ వసతి ఏర్పాట్లు చేయబడ్డాయి. ఈ ఏర్పాట్లలో ప్రతినిధులతో సమన్వయం కొనసాగుతోంది. అలాగే రాష్ట్ర ప్రభుత్వ విభాగాల మధ్య సమగ్ర సమన్వయంతో ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగింది. ఇప్పటికే ఈ టోర్నమెంట్లో పాల్గొనబోతున్న అన్ని జట్లు హైదరాబాద్‌కు చేరుకున్నాయి. తెలంగాణ ప్రభుత్వ క్రీడా శాఖ ఘనంగా స్వాగత సత్కారాలు చేసింది. దానితోపాటు ప్రాక్టీస్‌కు కావలసిన అన్ని వసతులు, అంతర్జాతీయ ప్రమాణాల వసతి సదుపాయాలు అందుబాటులో ఉంచడం జరిగింది. అన్ని జట్ల క్రీడాకారిణిలు ఆధునికరించిన గచ్చిబౌలి ఆస్ట్రోటర్ఫ్ స్టేడియంలో బ్రహ్మాండంగా ప్రాక్టీస్ చేస్తున్నారు అంతర్జాతీయ ప్రతినిధులు, క్రీడాకారుల కోసం నగరంలోని వారసత్వ ప్రదేశాల పర్యటనలు, వినోద కార్యక్రమాల రూపకల్పన కూడా చేపట్టాలని భావిస్తున్నాము. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు అందిస్తున్న ప్రోత్సా హం వల్లే ఇలాంటి అంతర్జాతీయ టోర్నమెంట్లను విజయ వంతంగా నిర్వహించగలుగుతున్నామని గర్వంగా చెప్పగలు గుతున్నాము. క్రీడా శాఖకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారము, ప్రోత్సాహము వల్ల రెండేళ్లలోనే తెలంగాణ క్రీడా శాఖ గణనీయమైన అభివృద్ధి దిశగా ముందుకెళ్తోంది. ఇటీవల రెండవ విడత చీఫ్ మినిస్టర్ కప్ 20 25 గ్రామస్థాయి నుండి ఐదు అంచల్లో దిగ్విజయంగా నిర్వహించిన విషయాన్ని ఈ సందర్భంగా మీకు గుర్తు చేస్తున్నాను. రాష్ట్రంలో క్రీడా స్ఫూర్తిని పెంపొందిం చేందుకు మరిన్ని కార్యక్రమాలతో తెలంగాణ క్రీడా శాఖ ముందుకు వెళుతుందని తెలియజేస్తున్నాను. గచ్చిబౌలి లో జరిగే హాకీ పోటీలకు మీరంతా ప్రతి దినం హాజరై ఈ కార్యక్రమానికి విస్తృతంగా ప్రచారం కల్పించాల్సిందిగా కోరుతున్నాను.



# తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సలహాదారు వేమ్ నరేందర్ రెడ్డి ని కలిసిన వనస్థలిపురం తాజా మాజీ కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్ రెడ్డి

**హయత్‌నగర్ ప్రతినిధి,వార్త సంధ్య, మార్చి 05:** వనస్థలిపురం డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సలహాదారు వేమ్ నరేందర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. తెలంగాణ రాష్ట్రం నుంచి జరగనున్న 2026 రాజ్యసభ ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా వేమ్ నరేందర్ రెడ్డి ని ప్రకటించిన సందర్భంగా, ఆయనకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాగుల వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజాసేవలో ఆయనకు ఉన్న అనుభవం, నిబద్ధత తెలంగాణ రాష్ట్రానికి మరింత మేలు చేస్తుందని పేర్కొన్నారు. రాజకీయ, సామాజిక రంగాల్లో విశేష సేవలు అందిస్తున్న వేమ్ నరేందర్ రెడ్డి రాజ్యసభలో తెలంగాణ ప్రజల సమస్యలను బలంగా ప్రస్తావిస్తూ రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాబోయే రాజ్యసభ ఎన్నికల్లో ఘనవిజయం సాధించి, దేశ స్థాయిలో తెలంగాణకు గౌరవాన్ని తీసుకురావాలని కోరుతూ రాగుల వెంకటేశ్వర్ రెడ్డి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.మీదుగా కామారెడ్డి వరకు మూడు కొత్త బస్సు సర్వీసులు 06-03-2026 శుక్రవారం నుండి ప్రారంభం కానున్నాయి. గతంలో దుబ్బాక డిపో నుండి అనేక రూట్లలో బస్సులు నడిచేవి. అయితే కొన్ని కారణాల వల్ల డిపో ఎత్తివేత వరకు పరిస్థితి వెళ్లింది. అయితే తరువాత పునఃప్రారంభమైన డిపో కేవలం 17 బస్సులతో ప్రారంభమై, ప్రస్తుతం 41 బస్సులతో కళకళలాడుతోంది. ప్రయాణికుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఒకటి తరువాత మరొకటి రూట్లలో



బస్సులను ప్రారంభిస్తూ డిపో సేవలను విస్తరిస్తున్నారు. ఈ సందర్భంగా కొత్త బస్సు సర్వీసులు ప్రారంభించిన దుబ్బాక డిపో ఇంచార్జ్ మేనేజర్, అసిస్టెంట్ మేనేజర్ మరియు డిపో సిబ్బందికి దుబ్బాక డెవలప్మెంట్ ఫోరం తరపున కృతజ్ఞతలు తెలిపారు.

# కొల్లగొట్టిన మద్యం సొమ్ముతో 11.29 ఎకరాలు కొనుగోలు

**చాణక్య ఆస్తుల జప్తునకు సిట్ చర్యలు**

**మద్యం ముడుపులతో చాణక్య భూముల కొనుగోలు**

**తెలంగాణలో రూ.6.09 కోట్లు వెచ్చించి**

**11.29 ఎకరాలు కొనుగోలు**

**భూముల జప్తునకు చర్యలు ప్రారంభించిన సిట్**

**అనుమతిస్తూ ఉత్తర్వులిచ్చిన రాష్ట్ర ప్రభుత్వం**

వైఎస్సార్సీపీ హయాం నాటి మద్యం కుంభకోణంలో రోజుకో కొత్త విషయం వెలుగులోకి వస్తోంది. కేసులోని నిందితుడు బూనేటి చాణక్య మద్యం ముడుపుల సొమ్ముతో తెలంగాణ రాష్ట్రంలో పలుచోట్ల భూములు కొనుగోలు చేసినట్లు సిట్ అధికారులు గుర్తించారు. రూ.6.09 కోట్లు వెచ్చించి ఏకంగా 11.29 ఎకరాలు కొన్నట్లు నిర్ధరించారు. ప్రస్తుతం ఆ ఆస్తుల జప్తునకు సిట్ అధికారులు చర్యలు చేపట్టారు.

వైఎస్సార్సీపీ హయాంలో జరిగిన మద్యం కుంభకోణం కేసులో ప్రధాన నిందితుడైన రాజ్ కెసిరెడ్డికి ముఖ్య అనుచరుడు, ముఠా తరఫున సరఫరా కంపెనీలు, డిస్టిలరీల నుంచి ముడుపుల సొమ్ము వసూళ్ల నెట్‌వర్క్ నిర్వహణలో కీలక పాత్ర పోషించిన బూనేటి చాణక్య, ఆ కొల్లగొట్టిన సొమ్ముతో తెలంగాణలోని పలు ప్రాంతాల్లో 11.29 ఎకరాల భూమిని కొన్నట్లు సిట్ దర్యాప్తులో వెల్లడైంది. వాటి మార్కెట్ విలువ రూ.6.09 కోట్లు అయితే కేవలం రూ.1.67 కోట్లకే కొన్నట్లుగా రిజిస్ట్రేషన్ చేయించినట్లు బయటపడింది. అంతేగాక ఈ భూముల కొనుగోలుకు మొత్తం నగదు రూపంలోనే చెల్లింపులు చేసినట్లు రుజువైంది.2021-22 నుంచి 2024-25 మధ్య తన ఆదాయం రూ.87.09 లక్షలుగా చూపి ఆదాయపు పన్ను రిటర్న్‌లు దాఖలు చేసిన బూనేటి చాణక్య ఆ సమయంలోనే రూ.6.09 కోట్ల విలువైన ఆస్తులు కొన్నట్లు సిట్ దర్యాప్తులో వెల్లడైంది. కేవలం మద్యం ముడుపుల సొమ్ముతోనే ఈ ఆస్తులన్నీ సమకూర్చుకున్నట్లు గుర్తించింది. ఈ ఆస్తుల జప్తు కోసం న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేసేందుకు అనుమతి కోరుతూ ప్రతిపాదనలు పంపించగా రాష్ట్ర ప్రభుత్వం సైతం ఆమోదం తెలిపింది. ఈ క్రమంలోనే అనుమతిని జారీ చేస్తూ హోంశాఖ ముఖ్య కార్యదర్శి కుమార్ విశ్వజిత్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు.ఆ సబ్‌రిజిస్ట్రార్లకు సిట్ లేఖలు : 2021-22 నుంచి 2024-25 మధ్య కాలంలో



చాణక్య ఎక్కడెక్కడ ఆస్తులు కొన్నారో వాటి పూర్తి వివరాలివ్వాలని కోరుతూ సిట్ అధికారులు కొద్ది రోజుల కిందట తెలంగాణ రాష్ట్రంలోని కందుకూరు, శంషాబాద్, మహేశ్వరం, మేడ్చల్, కొత్తూరు, కుల్చారాం సబ్‌రిజిస్ట్రార్లకు లేఖలు రాశారు. తాజాగా అధికారుల చేతికి ఆ ఆస్తుల వివరాలన్నీ అందాయి. వాటిని విశ్లేషించగా రంగారెడ్డి జిల్లా కొత్తూరు మండలం సిద్దాపూర్, శంషాబాద్ సమీపంలోని గొల్లపల్లె కలాన్, కందుకూరు మండలం చిప్పల్‌పల్లె, మెదక్ జిల్లా కుల్చారం మండలం మహమ్మద్‌పూర్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా గుండ్లపోచంపల్లె గ్రామాల్లో మొత్తంగా 14 ఆస్తులు చాణక్య కొన్నట్లు సిట్ దర్యాప్తులో తేలింది.

**నగదు రూపంలోనే 14 ఆస్తుల కొనుగోలుకు :**

సిద్దాపూర్ గ్రామంలో ఒక చోట ఎకరా విలువ రూ.30 లక్షలుంటే దానిని కేవలం రూ.9.99 లక్షలకే కొన్నట్లు చూపించుకుని 2 ఎకరాలు కొన్నారు. ఇలా మొత్తం రూ.60 లక్షలకు రూ.50 లక్షలు నగదు రూపంలో, మిగత రూ.10 లక్షలు బ్యాంకు ఖాతా ద్వారా ఇచ్చారు. ఇదంతా కూడా ముడుపుల సొత్తే. అలాగే సిద్దాపూర్‌లోనే ఇంకోచోట 0.19 గుంటల విలువ రూ.53.20 లక్షలు కాగా, దాన్ని రూ.4.15 లక్షలకు కొన్నట్లు రికార్డుల్లో చూపారు. ఆ మొత్తమే బ్యాంకు ఖాతా ద్వారా చెల్లించారు. మిగతాదంతా నగదు రూపంలోనే ఇచ్చారు. ఇలా మొత్తం 14 ఆస్తుల కొనుగోలుకు నగదు రూపంలోనే సొమ్ము చెల్లించారని తెలింది.

**ఆ బ్యాంకు నుంచి చాణక్య ఖాతాల్లోకి భారీగా :**

అంతేగాక తాళ్ల అవినాష్‌గౌడ్ డెవలపర్స్ పేరిట ఉన్న ఐసీఐసీఐ బ్యాంకు ఖాతా నుంచి బూనేటి చాణక్య ఖాతాల్లోకి భారీ మొత్తాల్లో సొమ్ము జమైనట్లు సిట్ అధికారులు గుర్తించింది. అవినాష్‌గౌడ్‌ను విచారణకు పిలిపించి ప్రశ్నించగా చాణక్య తనకు ఎప్పటికప్పుడు నగదు అందజేసేవాడని తెలిపారు. తన ఖాతా నుంచి ఆ మేరకు ఆయనకు సొమ్ము జమ చేసినట్లు అధికారులకు వాంగ్మూలమిచ్చారు. ప్రధానంగా రంగారెడ్డి జిల్లా శంషాబాద్ శివారులోని గొల్లపల్లె కలాన్, కందుకూరు మండలం చిప్పల్‌పల్లె గ్రామాల్లో భూముల కొనుగోలుకు ఆ డబ్బు చాణక్య వెచ్చించాడని అవినాష్‌గౌడ్ తెలిపారు. ఈ మొత్తం వివరాల ఆధారంగా పూర్తి దర్యాప్తు జరిపిన సిట్ అధికారులు 2021 జులై 12 నుంచి 2024 జనవరి 27 వరకు చాణక్య ఆస్తులు కొన్నట్లు నిర్ధరించారు.

# 20 లక్షల కుటుంబాలకు ఉచితంగా సోలార్

**రూ. 24 వేల కోట్లతో సోలార్ ప్యానెల్స్ ఏర్పాటుకు లక్ష్యం**

**20 లక్షల ఇళ్లపై ఉచితంగా 'సోలార్'**

**రూ.24 వేల కోట్లతో అమలుకు ప్రతిపాదనలు**

**'పీఎం సూర్యఘర్' కింద రాయితీకి కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం వినతి**

రాష్ట్ర ప్రభుత్వం పేదల ఇళ్లన్నింటిపై (రూఫ్‌టాప్) సౌరవిద్యుత్ ఏర్పాటు చేయడం కోసం కసరత్తు చేస్తోంది. ప్రస్తుతం మొదటిదశలో 20 లక్షల ఇళ్లపై వచ్చే డిసెంబరు చివరిలోగా రూ.24 వేల కోట్లతో సోలార్ ప్యానెల్స్ ఏర్పాటుకు లక్ష్యంగా పెట్టుకుంది. రెండు సంవత్సరాలో పేదల ఇళ్లన్నింటికీ విస్తరించాలని యోచిస్తోంది. ఒకవేళ ఇది విజయవంతమైతే రాష్ట్ర ప్రభుత్వమే పూర్తి ఖర్చును భరిస్తూ పేదల నుంచి పైసా కూడా తీసుకోకుండా రూఫ్‌టాప్ సోలార్ స్కీమ్ అమలు చేయడం దేశంలో మొదటిసారి అవుతుంది. కాగా మొత్తం రూ.24 వేల కోట్ల వ్యయంతో రూ.12 వేల కోట్లు రాయితీగా పీఎం సూర్యఘర్ పథకం కింద ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని కోరింది. ఈ క్రమంలో సాంకేతిక సమస్యలను అధిగమించి సహకరించాలని విన్నవించింది. దీనిపై ఈ ప్రతిపాదనలపై కేంద్ర నూతన, పునరుద్ధరణీయ ఇంధన వనరుల మంత్రిత్వశాఖ (ఎంఎన్ఆర్ఈ ) తాజాగా సానుకూలంగా స్పందించింది.సూర్యఘర్ కింద కోటి ఇళ్లపైగా సోలార్ ప్యానెల్స్ : ప్రస్తుతం కేంద్రం పీఎం



సూర్యఘర్ కింద దేశంలో కోటి ఇళ్లపైగా సోలార్ ప్యానెల్స్ ఏర్పాటుకు ఎంఎన్ఆర్ఈ రాయితీ ఇస్తోంది. ప్రజలెవరైనా ఇంటిపై సౌరవిద్యుత్ ఏర్పాటు చేసుకుంటే ఒక కిలో వాట్‌కు రూ.30 వేలు, రెండు అయితే రూ.60 వేలు, గరిష్ఠంగా 3 కిలోవాట్లకు రూ.78 వేల చొప్పున రాయితీని ఇంటి యజమాని బ్యాంకు అకౌంట్లో జమ చేస్తుంది. అయితే తాజాగా ఈ నిబంధనే అవరోధంగా మారినట్లు ఎంఎన్ఆర్ఈకి రాష్ట్ర ఇంధనశాఖ పేర్కొంది. తెలంగాణలో ప్రైవేటు సోలార్ కంపెనీలతో పేదలకు చెందిన 20 లక్షల ఇళ్లపై సౌరవిద్యుత్ ఏర్పాటు చేయిస్తామని, అలాగే ప్రజలకిచ్చే రాయితీని ఆ కంపెనీల బ్యాంకు అకౌంట్లకు పంపాలని రాష్ట్ర సర్కార్ కోరింది. ఇప్పటివరకే కొన్ని గ్రామాల్లో ప్రయోగాత్మకంగా 40 వేల ఇళ్లపై ఇలా కంపెనీలతో సోలార్ ఏర్పాటు చేయిస్తున్నారు. ఈ కంపెనీల ఖాతాలకు రాయితీని పంపడానికి అంగీకరించినందున అలాగే 20 లక్షల ఇళ్లకూ కూడా ఇవ్వాలని తాజాగా రాష్ట్ర ఇంధనశాఖ కోరింది.



**నెలకు రూ.240 కోట్ల కరెంట్ ఉత్పత్తి :** 20 లక్షల ఇళ్లపై 2 కిలోవాట్ల చొప్పున సామర్థ్య గల సోలార్ ప్యానెల్స్ ఏర్పాటుకు ఎంఎన్ఆర్ఈ అనుమతిస్తే ఒక్కో ఇంటికి సగటున రూ.1.20 లక్షలు ఖర్చు అవుతుంది. ఇందులోనే రూ.60 వేల చొప్పున రూ.12 వేల కోట్లను సబ్సిడీ సేకరించి ఈ పథకానికి ఖర్చు చేయాలనే ప్రతిపాదనలున్నాయి. ఒక్కో ఇంటిలో రోజుకు కనీసం 8 యూనిట్ల చొప్పున మొత్తం 20 లక్షల ఇళ్ల నుంచి 1.60 కోట్ల యూనిట్ల కరెంటు ఉత్పత్తి జరిగి విద్యుత్‌గ్రిడ్‌కు సరఫరా అవుతుంది.అయితే ఈ లెక్కన రోజుకు రూ. 8 కోట్ల కరెంటు ఉచితంగా ఈ ఇళ్ల నుంచి గ్రిడ్‌కు రావడంతో నెలకు రూ.240 కోట్ల కొనుగోలు భారం డిస్కంలకు తప్పుతుంది. అలాగే ఇప్పుడు గృహజ్యోతి పథకం 20 లక్షల ఇళ్లకు నెలకు 200 యూనిట్ల కరెంటును ప్రభుత్వం ఫ్రీగా ఇచ్చి ఈ బిల్లుల కింద నెలకు రూ.100 కోట్లను ప్రతి నెల డిస్కంలకు చెల్లింపులు చేస్తోంది. సోలార్ ప్యానెల్స్ ఏర్పాటుతో ఈ రూ.100 కోట్ల ఆర్థికభారం తప్పడమే కాకుండా మరో రూ.140 కోట్ల చొప్పున సర్కారుకు మిగులుతుందని అంచనా.

**ఆన్‌లైన్‌లో దరఖాస్తు ఇలా :**

ముందుగా అధికారిక పోర్టల్ https://www.pmsuryaghar.in వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలి.

ఈ - మెయిల్, విద్యుత్తు కనెక్షన్, సెలఫోన్ నంబర్లతో రిజిస్ట్రేషన్ చేయాలి.

మొబైల్ నంబర్‌తో లాగిన్ అయి దరఖాస్తు చేయాలి.

పూర్వపు విద్యుత్తు వినియోగానికి సంబంధించిన వివరాలను నమోదు చేయాలి.

ఈ వివరాలన్నీ ఎంటర్ చేసిన తర్వాతే మీ దరఖాస్తు రిజిస్టర్ అవుతుంది.

## అంగరంగ వైభవంగా డిప్యూటీ సీఎం భట్టి కుమారుడి వివాహం : తరలివచ్చిన రాజకీయ, సినీ దిగ్గజాలు





**హైదరాబాద్ సిటీ ప్రతినిధి ( వార్త సంధ్య) మార్చి 5 :** తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పెద్ద కుమారుడు సూర్య విక్రమాదిత్య మల్లు వివాహ వేడుక శంషాబాద్‌లోని జీఎంఆర్ ఎరీనాలో అత్యంత వైభవంగా జరిగింది. గురువారం ఉదయం 9 గంటల నుంచే ప్రారంభమైన ఈ వేడుకకు దేశ, రాష్ట్ర రాజకీయ ప్రముఖులు, సినీ రంగ దిగ్గజాలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

హాజరైన ప్రముఖులు:

ఈ వివాహ వేడుకకు విచ్చేసి నూతన వధూవరులను ఆశీర్వదించిన వారిలో ప్రముఖులు వీరే:రాజకీయ ప్రముఖులు: ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, మాజీ కేంద్ర ఆర్థిక మంత్రి పి. చిదంబరం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. ప్రతిపక్ష నేతలు: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రులు హరీష్ రావు, గంగుల కమలాకర్, మల్లారెడ్డి మాజీ ఎంపీ సంతోష్ కుమార్, ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి.

బీజేపీ నేతలు: కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ.

సినీ ప్రముఖులు: మెగాస్టార్ చిరంజీవి, కింగ్ నాగార్జున, హీరో శ్రీకాంత్, ప్రముఖ నటుడు తనికెళ్ల భరణి తదితరులు.



అభిమానుల మధ్య డిప్యూటీ సీఎం:

రాష్ట్రం నలుమూలల నుండి తరలివచ్చిన కార్యకర్తలు, అభిమానులతో వివాహ వేదిక సందడిగా మారింది. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తన హోదాను పక్కన పెట్టి, వచ్చిన ప్రతి ఒక్కరి వద్దకు వెళ్లి పేరుపేరునా పలకరించడం విశేషం. వారితో కలిసి ఫోటోలు దిగుతూ, కుశల ప్రశ్నలు అడుగుతూ వారి పట్ల తనకున్న అభిమానాన్ని చాటుకున్నారు. పారిశ్రామికవేత్తలు, ఉన్నతాధికారులు మరియు ఇతర రంగాలకు చెందిన ప్రముఖుల రాకతో జీఎంఆర్ ఎరీనా పరిసరాలు కోలాహలంగా మారాయి.

# అభివృద్ధికి అందలం..!

## త్వరలోనే సమస్యల పరిష్కారం : కంచర్ల శివకుమార్





**దుబ్బాక ప్రతినిధి మార్చి 05( వార్త సంధ్య ) :** సిద్దిపేట జిల్లా దుబ్బాక మున్సిపాలిటీ లో అధికారంలో లేకపోయినా 17వ వార్డును అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్తానని 17వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కంచర్ల శివకుమార్ తెలిపారు. గురువారం వార్డులో నెలకొన్న పలు సమస్యలను స్థానిక ప్రజలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వార్డులో పేరుకుపోయిన చెత్తాచెదారం, మురికి కాలువల సమస్యలపై త్వరలోనే మున్సిపల్ అధికారులతో మాట్లాడి పరిష్కారం చూపిస్తామని అన్నారు. ప్రజలకు ఇబ్బంది కలగకుండా పరిశుభ్రత చర్యలు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.అదేవిధంగా వార్డులో అవసరమైన ప్రాంతాల్లో సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టేందుకు దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డితో మాట్లాడి పనులు ప్రారంభించేలా కృషి చేస్తామని కంచర్ల శివకుమార్ తెలిపారు. స్థానిక ప్రజల సమస్యలను పరిష్కరించడం తమ బాధ్యతగా భావిస్తూ అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగిస్తామని ఆయన పేర్కొన్నారు.

## దుబ్బాక నుండి కామారెడ్డి కి కొత్త బస్సు సర్వీసులు ప్రారంభం




**దుబ్బాక ప్రతినిది మార్చి 5(వార్త సంధ్య ) సిద్దిపేట జిల్లా :** దుబ్బాక ఆర్టీసీ డిపో నుండి కొత్తపల్లి మీదుగా కామారెడ్డి వరకు మూడు కొత్త బస్సు సర్వీసులు 06-03-2026 శుక్రవారం నుండి ప్రారంభం కానున్నాయి. గతంలో దుబ్బాక డిపో నుండి అనేక రూట్లలో బస్సులు నడిచేవి. అయితే కొన్ని కారణాల వల్ల డిపో ఎత్తివేత వరకు పరిస్థితి వెళ్లింది. అయితే తరువాత పునఃప్రారంభమైన డిపో కేవలం 17 బస్సులతో ప్రారంభమై, ప్రస్తుతం 41 బస్సులతో కళకళలాడుతోంది. ప్రయాణికుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఒకటి తరువాత మరొకటి రూట్లలో బస్సులను ప్రారంభిస్తూ డిపో సేవలను విస్తరిస్తున్నారు. ఈ సందర్భంగా కొత్త బస్సు సర్వీసులు ప్రారంభించిన దుబ్బాక డిపో ఇంచార్జ్ మేనేజర్, అసిస్టెంట్ మేనేజర్ మరియు డిపో సిబ్బందికి దుబ్బాక డెవలప్మెంట్ ఫోరం తరపున కృతజ్ఞతలు తెలిపారు.

## మల్లికార్జున నగర్ కాలనీని సందర్శించిన వనస్థలిపురం తాజా మాజీ కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్ రెడ్డి



**హయత్‌నగర్ ప్రతినిధి,వార్త సంధ్య, మార్చి 05:** వనస్థలిపురం డివిజన్‌కు చెందిన మాజీ కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్ రెడ్డి మల్లికార్జున నగర్ కాలనీని సందర్శించారు. కాలనీలో జరుగుతున్న రోడ్డు పనుల విషయంలో కొంతమంది స్థానిక నివాసితులకు కొన్ని సందేహాలు మరియు అభ్యంతరాలు ఉండటంతో ఈ విషయం తెలిసి రాగుల వెంకటేశ్వర్ రెడ్డి స్వయంగా అక్కడికి చేరుకుని కాలనీ ప్రజలతో సమావేశమయ్యారు.ఆయన ఎంతో సహనంతో, ప్రశాంతంగా కాలనీ నివాసితులు చెప్పిన ప్రతి సమస్యను శ్రద్ధగా విన్నారు.సందేహాలను ఒక్కొక్కటిగా తెలుసుకుని, ఆ పనుల అవసరం, విధానం మరియు కాలనీ అభివృద్ధికి అవి ఎంత ముఖ్యమో వివరంగా తెలియజేశారు. ప్రజల అభిప్రాయాలను గౌరవిస్తూ వారికి స్పష్టమైన సమాధానాలు ఇచ్చి, సమస్యలకు తగిన పరిష్కార మార్గాలను సూచించారు.కాలనీ ప్రజలకు అనుకూలంగా పనులు పూర్తిచేయడానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. రాగుల వెంకటేశ్వర్ రెడ్డి శాంత స్వభావం మరియు ప్రజల సమస్యలను అర్థం చేసుకుని పరిష్కరించాలనే ధోరణి చూసి కాలనీ నివాసితులు సంతోషం వ్యక్తం చేశారు.చివరిగా, ఆయన ఇచ్చిన వివరణలు మరియు సూచనలతో నివాసితుల సందేహాలు నివృత్తి కావడంతో వారు సహకారం అందించేందుకు ముందుకు వచ్చారు.

## 50 లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న అభ్యుదయ యువజన సంఘం భవన నిర్మాణ పనుల పరిశీలన



**హయత్‌నగర్ ప్రతినిధి,వార్త సంధ్య, మార్చి 05:** హయత్ నగర్ అనుమగల్ లో మొత్తం 50 లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న అభ్యుదయ యువజన సంఘం భవన నిర్మాణ పనుల్లో భాగంగా నేడు మొదటి అంతస్తు స్లాబ్ పనులను స్థానిక తాజా మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూడ యువత మరియు స్థానిక ప్రజలకు ఉపయోగపడే విధంగా అభ్యుదయ యువజన సంఘం భవనాన్ని నిర్మిస్తున్నామని తెలిపారు. మొత్తం 50 లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న ఈ భవనం భవిష్యత్తులో యువత సమావేశాలు, సామాజిక కార్యక్రమాలు మరియు సేవా కార్యక్రమాలకు కేంద్రంగా నిలుస్తుందని చెప్పారు. పనులు నాణ్యతతో మరియు వేగంగా పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టర్లకు సూచనలు ఇచ్చారు. అలాగే స్థానిక ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతాయని, ఈ భవనాన్ని త్వరలోనే ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి భాస్కర్, బిజెపి డివిజన్ అధ్యక్షులు గంగాని శ్రీనివాస్, స్థానికులు గంగాని నగేష్, బోడ యాదయ్య, జయ ఈశ్వర్, గంగాని లక్ష్మయ్య, బోడ శ్రీరాములు, బోడ అశోక్ మరియు బస్తీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

RNI TGTEL/25/A5065

# బెల్లంముక్కతో ఎన్నో సమస్యలు దూరం

**వీటితో కలిపి తింటే సూపర్ బెనిఫిట్స్!**

**బీపీ, రక్తహీనత, అజీర్తి నెలసరి సమస్యలకు చెక్**

**విటమిన్లతో పాటు అనేక ఖనిజాలు పుష్కలం!**



జీర్ణ సంబంధిత సమస్యలతో ఇబ్బంది పడుతున్నారా? అయితే బెల్లం తినాల్సిందే! మలబద్ధకం సమస్య వేధిస్తోందా? దానికీ బెల్లమే పరిష్కారం! నెలసరి నొప్పులతో బాధపడుతున్నారా? బెల్లం ఉందిగా! ఇలా చెప్పుకుంటూ పోతే బెల్లం తింటే నయం కాని అనారోగ్యమంటూ ఉండదంటే అది అతిశయోక్తి కాదని నిపుణులు చెబుతుంటారు. అయితే ఈ బెల్లాన్ని నేరుగా కంటే కొన్ని పదార్థాలతో కలిపి తీసుకుంటే దాని సుగుణాలు రెట్టింపు అవుతాయంటున్నారు. ఫలితంగా ఆయా ఆరోగ్య సమస్యల్ని తగ్గించడంలో బెల్లం మరింత ప్రభావవంతంగా పని చేస్తుందని వెల్లడిస్తున్నారు. అజీర్తి దగ్గర నుంచి ఆకలిని అదుపు చేసే దాకా, నెలసరి సమస్యల్ని తగ్గించడం నుంచి చనుబాలు ఉత్పత్తి చేసే దాకా ఇలా ప్రతి ఒక్కటీ బెల్లంతో ముడిపడి ఉంటుందని వివరిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే బెల్లాన్ని ఏయే పదార్థాలతో కలిపి తీసుకుంటే ఎలాంటి ఆరోగ్య ప్రయోజనాలు చేకూరతాయో ఇప్పుడు తెలుసుకుందాం.బెల్లంలో క్యాల్షియం, మెగ్నీషియం, పొటాషియం వంటి ఎన్నో ఖనిజాలు ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. ఇంకా బి-కాంప్లెక్స్, సి, డి 2, ఇ వంటి విటమిన్లు నిండి ఉన్న బెల్లాన్ని తీసుకుంటే ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు చేకూరతాయని వెల్లడిస్తున్నారు. దీని వల్ల బీపీని అదుపు చేయడం, శరీరానికి తక్షణ శక్తిని అందించడం, నెలసరి నొప్పుల నుంచి ఉపశమనం కలిగించడం, రక్తహీనతను తగ్గుతుందని వివరిస్తున్నారు.

### బెల్లం నెయ్యి

ఈ రెండూ కలిపి తీసుకుంటే మలబద్ధకం సమస్య నుంచి విముక్తి పొందచ్చు. బెల్లంంధని యాలు: ఇలా తీసుకుంటే నెలసరి సమయంలో అధిక రక్తస్రావం, నొప్పుల నుంచి విముక్తి పొందచ్చు. ఇంకా స్పాటింగ్ మాత్రమే అవుతోందని బాధపడే వారికి ఆ సమస్య తగ్గి ఎప్పటిలాగే పిరియడ్స్ ప్రారంభమవుతాయట.

### బెల్లం సోంపు

ఇది నోటి దుర్వాసనను దూరం చేస్తుంది. అంతేకాకుండా దంతాలపై పాచి పేరుకుపోకుండా చూసుకోవచ్చు.

### బెల్లం మెంతులు

ఇలా రెండు కలిపి తీసుకుంటే జుట్టు ఆరోగ్యం రెట్టింపు అవుతుంది. కుదుళ్లు దృఢంగా మారడమే కాకుండా.. తెల్ల జుట్టు రాకుండా జాగ్రత్తపడచ్చు.

### బెల్లం గోంద్

ఎముకల్ని దృఢంగా చేయడానికి ఈ ఫుడ్ కాంబినేషన్ చక్కగా ఉపకరిస్తుందని నిపుణులు అంటున్నార. అలాగే పాలిచ్చే తల్లులు తీసుకుంటే చనుబాలు పుష్కలంగా ఉత్పత్తి అవుతాయని తెలిపారు.

### బెల్లం అలీవ్ గింజలు

మనం తీసుకునే ఆహారంలోని ఫోలికామ్లం, ఐరన్‌ను శరీరం త్వరగా గ్రహించేందుకు ఈ ఫుడ్ కాంబినేషన్ తోడ్పడుతుందని తెలిపారు. ఇక చర్మంపై ఏర్పడిన పిగ్మెంటేషన్‌ని తగ్గించడంతో పాటు జుట్టు పెరుగుదలకూ దోహదం చేస్తుందని వివరించారు.

### బెల్లం నువ్వులు

ఈ రెండింటిని కలిపి తినడం వల్ల దగ్గు, జలుబు, ఫ్లూ వంటివి దరిచేరకుండా కాపాడుతుంది.

### బెల్లంపల్లీలు

శరీరంలో సత్తువను పెంచడానికి, ఆకలిని అదుపు చేయడానికి, ఆహారపు కోరికల్ని తగ్గించడానికి ఈ ఫుడ్ కాంబినేషన్ అద్భుతంగా పని చేస్తుందని నిపుణులు అంటున్నారు.

బెల్లంంపసుపు: ఈ రెండూ కలిపి తీసుకుంటే రోగనిరోధక శక్తిని పెంచుకోవచ్చని చెబుతున్నారు.

బెల్లంంశొంఠి పొడి: వీటిని కలిపి తినడం వల్ల జ్వరం నుంచి త్వరగా కోలుకోవచ్చు. ఇంకా శరీరంలోని వాపును తగ్గించడానికి ఇది దోహదం చేస్తుంది.

# ‘ఇవి తింటే యూరిక్ యాసిడ్ తగ్గిపోతుంది’

**బెస్ట్ రిజల్ట్స్ కోసం ఎప్పుడు తినాలి ?**

**ఈ 6 పదార్థాలు తీసుకుంటే యూరిక్ యాసిడ్ తగ్గతుందట!**

**ఎలా తీసుకుంటే మంచి లాభాలు ఉంటాయో తెలుసా ?**

ఈ మధ్య కాలంలో చాలా మంది యూరిక్ యాసిడ్ సమస్యతో బాధపడుతున్నారు. శరీరంలో యూరిక్ యాసిడ్ లెవల్స్ పెరగడం వల్ల నొప్పితో పాటు గౌట్, కిడ్నీలో రాళ్లు వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. దీంతో అనేక మందులతో పాటు ఆహార నియమాలు పాటిస్తుంటారు. అయితే కొన్ని డ్రై ఫ్రూట్స్ తీసుకోవడం వల్ల ఈ సమస్య నుంచి తప్పించుకోవచ్చని సూచిస్తున్నారు. ఇందులోని యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ ఇన్?ఫ్లమేటరీ గుణాలు.. యూరిక్ యాసిడ్ స్థాయిలను తగ్గేలా చేస్తాయని వెల్లడిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే అవేంటి వాటిని ఎప్పుడు, ఎలా తినాలో ఇప్పుడు తెలుసుకుందాం.యూరిక్ యాసిడ్ఎలా ఏర్పడుతుంది.మనం రోజూ తీసుకునే ఆహారంలోని ప్రొటీన్ల నుంచి ప్యూరిన్ అనే రసాయనం విచ్ఛిన్నం చెంది యూరిక్ యాసిడ్‌గా ఏర్పడుతుంది. ఇలా ఏర్పడిన యూరిక్ యాసిడ్ ఎప్పటికప్పుడూ మూత్రం ద్వారా బయటకు వెళ్లిపోతుంది. కానీ కొన్ని సందర్భాల్లో యూరిక్ యాసిడ్ ఎక్కువగా ఉత్పత్తి కాగా, అంతే స్థాయిలో మూత్రం ద్వారా సరిగ్గా బయటకు వెళ్లనప్పుడు సమస్య వస్తుంది. యూరిక్ యాసిడ్ విసర్జన సరిగ్గా జరగక అది రక్తంలోని నిలిచిపోతుంది. అలా నిలిచిపోయిన యూరిక్ యాసిడ్ స్ఫటికాలుగా మారి కీళ్లు, కీళ్ల చుట్టూ ఉండే కణజాలాల్లో పేరుకుపోయి హైపర్? యూరిసిమియాకు దారి తీస్తుంది.



**వాల్ నట్స్ :** ఇందులో పుష్కలంగా ఉండే ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్స్ వాపు, నొప్పిని తగ్గించడంలో బాగా ఉపయోగపడుతుందని నిపుణులు చెబుతున్నారు. ఇంకా యూరిక్ యాసిడ్‌ను తొలగించి కిడ్నీ పనితీరును మెరుగపరచడంలోనూ సాయపడుతుందని వెల్లడిస్తున్నారు.2-3 వాల్ నట్స్‌ను ముందు రోజు రాత్రి నీటిలో నానబెట్టాలి. అనంతరం పరగడుపునే తినవచ్చని లేదా స్మూతీలు, సలాడ్?తో పాటు తీసుకోవాలని చెబుతున్నారు.

**పిస్తా :** పిస్తాల్లో పాలీఫినాల్స్, యాంటీ ఆక్సిడెంట్లు గుణాలు పుష్కలంగా ఉంటాయని నిపుణులు అంటున్నారు. ఇవి యూరిక్ యాసిడ్, వాపు పెరిగేందుకు కారణమైన ఆక్సిడేటివ్ స్ట్రెస్‌తో పోరాడుతుందని వివరిస్తున్నారు. ఇంకా ఇందులోని ఆరోగ్యకరమైన పోషకాలు జీర్ణక్రియను మెరుగపరచడంలో సాయపడతాయని తెలిపారు.సుమారు 15 పిస్తాలను ఉదయాన్నే తినాలని చెబుతున్నారు. అయితే, వీటిని వేయించకుండా, ఎలాంటి ఉప్పు లేకుండా తీసుకోవాలని సూచిస్తున్నారు. ఉప్పుతో తీసుకుంటే కిడ్నీ పనితీరుపై చెడు ప్రభావం చూపిస్తుందని తెలిపారు.

**బాదం :** బాదంలో జీర్ణక్రియను పెంచే, యూరిక్ యాసిడ్ లెవల్స్‌ను అదుపులో పెట్టే మెగ్నీషియం పోషకాలు ఉన్నాయని చెబుతున్నారు. ఇది శరీరంలోని యూరిక్ యాసిడ్‌ను బయటకు పంపడంతో పాటు కిడ్నీ పనితీరును పెంచుతుందని వివరిస్తున్నారు.5-6 బాదంను రాత్రి పూట నీటిలో నానబెట్టి ఉదయాన్నే వాటి పొట్టును తీసి ఖాళీ కడుపుతో తినాలని చెబుతున్నారు. అలా తినలేకపోతే మిక్సీ పట్టి పాలల్లో లేదా ఓట్ మీల్‌లో కలిపి తాగాలని అంటున్నారు.

**జీడిపప్పు :** మెగ్నీషియంతో పాటు హెల్దీ ఫ్యాట్ లభించే అద్భుతమైన పదార్థాల్లో జీడిపప్పు ఒకటి. ఇవి వాపును తగ్గించడంతో పాటు జీర్ణక్రియను పెంచడంలో సహాయ పడతాయని నిపుణులు వెల్లడిస్తున్నారు. ఇందులో ప్యూరిన్స్ తక్కువగా ఉండడం వల్ల యూరిక్ యాసిడ్ అదుపులో ఉంటుందని వివరిస్తున్నారు. ఉదయాన్నే 4-5 జీడిపప్పులను ఎలాంటి ఉప్పు లేకుండానే తినాలని చెబుతున్నారు. వీలైతే ఇతర నట్స్‌తో తీసుకుంటే సమతుల పోషకాలు అందుతాయని తెలిపారు.

**డేట్స్ (ఖర్జూర) :** ఇందులో ఫైబర్, పొటాషియం లాంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. ఇవి రెండూ యూరిక్ యాసిడ్‌ను బయటకు పంపడంతో పాటు కిడ్నీ పనితీరును మెరుగుపరుస్తాయని అంటున్నారు. ఇంకా సహజంగానే శక్తిని పెంచేలా చేస్తుందని వివరిస్తున్నారు.ఉదయాన్నే 1-2 డేట్స్ నేరుగానే తినాలని లేదా స్మూతీలు, సలాడ్‌లో కలిపి తీసుకోవచ్చని చెబుతున్నారు.

**బ్రెజిల్ నట్స్ :** ఇందులో వాపును తగ్గించే యాంటీ ఆక్సిడెంట్ గుణాలు ఉన్న సెలీనియం పుష్కలంగా ఉంటుందని తెలిపారు. ఇంకా ఇది యూరిక్ యాసిడ్?ను బయటకు పంపి కిడ్నీలు ఆరోగ్యంగా ఉండేలా చేస్తుందని వివరిస్తున్నారు.రోజూ 1-2 బ్రెజిల్ నట్స్ తినాలని.. అతిగా తింటే సెలీనియం శరీరానికి హానికరమని అంటున్నారు. ఉదయాన్నే నేరుగా లేకపోతే గ్రైండ్ చేసి తీసుకోవచ్చని చెబుతున్నారు.ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

# షుగర్ పేషెంట్లు ఈ 6 పండ్లను అసలు తినకూడదట!

**గ్లైసెమిక్ ఇండెక్స్ ఎక్కువుంటే షుగర్ లెవల్స్ పెరుగుతాయట!**

### ఇవి ఎక్కువగా ఉండే పండ్లు

ప్రతి రోజు పండ్లను తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయని నిపుణులు చెబుతుంటారు. కానీ, మధుమేహంతో బాధపడే వారు మాత్రం పండ్లు తినాలంటే భయపడుతుంటారు. పండ్లలో చక్కెరస్థాయి ఎక్కువగా ఉంటుందని.. వాటిని తింటే రక్తంలో షుగర్ స్థాయులు పెరుగుతాయని భయపడుతుంటారు. ముఖ్యంగా కొన్ని పండ్లను తీసుకుంటే మాత్రం చక్కెర స్థాయులు పెరుగుతాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. 2002లో అనే అధ్యయనంలోనూ ఈ విషయం తేలింది. ఈ నేపథ్యంలోనే ఆ పండ్లు ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం.



మనం రోజూ తీసుకునే ఆహారంలో ఉండే కార్బోహైడ్రేట్స్ వల్ల రక్తంలోని చక్కెర స్థాయిలు పెరుగుతుంటాయని నిపుణులు చెబుతున్నారు. ఇలా రక్తంలో చక్కెర స్థాయి ఎంత మేర పెరుగుతుందో తెలిపే కొలమానాన్నే గ్లైసెమిక్ ఇండెక్స్ అంటుంటారు. తీసుకునే ఆహారంలో చక్కెర స్థాయి 55కు మించకుండా ఉండే తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ అని, 56-69 మధ్య ఉంటే మధ్యస్థ, 70కి మించి ఉంటే అధిక గ్లైసెమిక్ ఇండెక్స్‌గా విభజిస్తుంటారు. అయితే, మధుమేహం ఉన్నవారు తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ ఉన్న పండ్లను తినాలని నిపుణులు సూచిస్తున్నారు. మధ్యస్థ గ్లైసెమిక్ ఇండెక్స్ ఉన్న పండ్లను తక్కువగా తింటే మంచిదని సలహా ఇస్తున్నారు. (రిపోర్ట్ కోసం ఇక్కడ క్లిక్ చేయండి)

**పుచ్చకాయ :** వేసవిలో వచ్చే పుచ్చకాయలో అనేక పోషకాలు ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. కానీ ఇందులో 72-80 వరకు గ్లైసెమిక్ ఇండెక్స్ ఉంటుందని.. ఫలితంగా ఎక్కువ షుగర్ స్థాయులు ఉంటాయని తెలిపారు. అందుకే దీనిని వీలైనంత తక్కువగా తీసుకోవాలని సూచిస్తున్నారు.

**అరటి**: సీజన్?తో సంబంధం లేకుండా ఉండే అరటిలో పండిన శాతం ఆధారంగా గ్లైసెమిక్ ఇండెక్స్ ఉంటుందని వెల్లడిస్తున్నారు. అరటి కాయలో 42-62 వరకు ఉంటుందని.. పండిన తర్వాత ఇంకా ఎక్కువగానే ఉంటుందని వివరిస్తున్నారు. అందుకే వీటిని తక్కువగా తినాలని సూచిస్తున్నారు.

**పైనాపిల్:** ఇందులో సహజసిద్ధమైన చక్కెరలు ఎక్కువగా ఉంటాయని నిపుణులు అంటున్నారు. ఫలితంగా ఇది తిన్న వెంటనే రక్తంలో చక్కెర స్థాయులు పెరుగుతాయని వెల్లడిస్తున్నారు. అందుకే తక్కువ మోతాదులో తినాలని సూచిస్తున్నారు.

**మామిడికాయ:** వేసవిలో మాత్రమే లభించే మామిడికాయ అంటే చాలా మందికి ఎంతో ఇష్టం ఉంటుంది. దీంతో ఎక్కువగా తింటుంటారు. ఇందులో 51-60 గ్లైసెమిక్ ఇండెక్స్ ఉంటుందని, ఫ్రక్టోజ్, సూక్రోజ్ శాతం సైతం అధికంగా ఉంటుందని చెబుతున్నారు. చక్కెర స్థాయులు పెరగకుండా ఉండాలంటే దీనిని తక్కవగా తీసుకోవాలని సూచిస్తున్నారు.

**ద్రాక్ష:** ఇందులో గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగానే ఉంటుందని.. కానీ చిన్నగా ఉండడం వల్ల ఎక్కువగా తీసుకుంటామని అంటున్నారు. ఫలితంగా చక్కెర స్థాయులు పెరుగుతాయని చెబుతు న్నారు. అందుకే వీలైనంత తక్కువగా ద్రాక్షను తినాలని సూచిస్తున్నారు.

**చెర్రీలు:** చెర్రీల్లో గ్లైసెమిక్ ఇండెక్స్ స్థాయులు రకరకాలుగా ఉంటాయని నిపుణులు అంటున్నారు. వీలైనంత తక్కువగా తినాలని సూచిస్తున్నారు. ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచ నలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

# ఇవి తింటే స్ట్రోక్ వచ్చే ఛాన్స్ తక్కువట



మీకు 30 ఏళ్లు దాటాయా? అయితే మీరు తినే ఆహారంలో ఈ పదార్థాలు చేర్చుకుంటే మంచిదట! వీటిని మీ డైట్?లో జతచేసుకోవడం వల్ల స్ట్రోక్ వచ్చే అవకాశాలు తక్కువని నిపుణులు చెబుతున్నారు. మన జీర్ణవ్యవస్థకు మెదడు ఆరోగ్యానికి మధ్య సంబంధం ఉందని 18వ శతాబ్దంలోనే శాస్త్రవేత్తలు కనిపెట్టారు. ఈ నేపథ్యంలోనే వాటిపైన మరింత అధ్యయనం చేశారు. ఇందులో భాగంగా జీర్ణవ్యవస్థలోని సూక్ష్మజీవులు, మంచి బ్యాక్టీరియా.. మెదడు ఆరోగ్యాన్ని ఎలా ప్రభావితం చేస్తుందో పరిశీలించారు. ఇందులో శరీరంలోని రెండు ప్రధాన భాగాలైన జీర్ణవాహిక, కేంద్ర నాడీ వ్యవస్థ మధ్య పరస్పర కమ్యూనికేషన్ జరిగినట్లు తేల్చారు. ప్రోబయాటిక్స్ గుణాలున్న ఆహారం తీసుకోవడం వల్ల జీర్ణవ్యవస్థ ఆరోగ్యంగా ఉండి మెదడును రక్షిస్తుందని వెల్లడించారు.మరోవైపు జీర్ణవ్యవస్థలోని సూక్ష్మజీవులు, మంచి బ్యాక్టీరియా సంఖ్య పెరగడం వల్ల దీర్ఘకాలంలో స్ట్రోక్ వచ్చే అవకాశాలు తక్కువగా ఉన్నట్లు తేల్చారు. 2025లో అనే అధ్యయనంలో తేలింది. ఈ నేపథ్యంలోనే జీర్ణవ్యవస్థ, మెదడు మధ్య ఉన్న సంబంధంపై చైనాకు చెందిన ఫుడాన్ యూనివర్సిటీ పరిశోధకులు అధ్యయనం చేశారు. నేషనల్ హెల్త్ అండ్ న్యూట్రిషన్ ఎగ్జామినేష్ సర్వేలోని డేటాను సేకరించి పరిశీలించారు. ఇందులో 20ఏళ్లు దాటిన వివిధ ప్రాంతాలు, వివిధ ఆహారపు అలవాట్లు ఉన్న 48,677 మంది వివరాలు సేకరించారు. వీరికి జీర్ణవ్యవస్థ ఆరోగ్యాన్ని పెంచే అవకాడోలు, బ్రకోలీ, కాఫీ, శనగలు, క్రాన్?బెర్రీలు, డెయిరీ పదార్థాలు, సోయా, తృణధాన్యాలు ఆధారంగా ఎక్కువ స్కోర్లు ఇచ్చారు. దీంతో పాటు ప్రాసెస్ చేసిన ఆహారం, మాంసం తీసుకున్నవారికి తక్కువ స్కోర్లు ఇచ్చి విభజించారు. ఇందులో 20-29 ఏళ్ల మధ్య ఉన్నవారిలో ఎలాంటి మార్పులను గమనించలేదని పరిశోధకులు వెల్లడించారు. అదే 30 ఏళ్లు దాటినవారిలో జీర్ణవ్యవస్థ ఆరోగ్యంగా ఉంటే.. స్ట్రోక్ వచ్చే అవకాశం తగ్గినట్లు కనిపెట్టారు. ముఖ్యంగా ఆకుకూరలు, వివిధ రకాల పోషకాలు ఉన్న ఆహారం తినేవారిలో స్ట్రోక్ లాంటి దీర్ఘకాలిక వ్యాధులు, ఆరోగ్య సమస్యలు వచ్చే అవకాశం తక్కువని తెలిపారు.మరోవైపు జీర్ణవ్యవస్థ ఆరోగ్యంగా లేకపోవడం వల్ల స్ట్రోక్ వచ్చే అవకాశం ఎక్కువగా ఉందని 2022లో అధ్యయనంలో తేలింది. జీర్ణవ్యవస్థలోని సూక్ష్మజీవుల సమతుల్యంగా లేకపోవడం వల్ల హైపర్ టెన్షన్, డయాబెటిస్, ఊబకాయం, జీర్ణక్రియ సమస్యలు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. ఇవన్నీ దీర్ఘకాలంలో స్ట్రోక్?కు దారితీసే ప్రమాదం ఉందని వివరించారు. అధిక రక్తపోటు, అధిక చక్కెర స్థాయుల, జీర్ణక్రియ సమస్యల వల్ల మెదడులో రక్తం గడ్డకట్టే అవకాశం ఉంటుందని వెల్లడించారు.

# రోజూ ఇవి వాడితే కిడ్నీలు ఫెయిల్ అయ్యే ఛాన్స్

**పెయిన్ కిల్లర్స్ అతిగా వాడడం వల్ల కిడ్నీ ఫెయిల్**

**కిడ్నీలు దెబ్బతినకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలివే**



మన శరీరంలో అత్యంత ముఖ్యమైన అవయవాల్లో మూత్రపిండాలు ఒకటి. ఆహారం జీర్ణమయ్యే సమయంలో ఏర్పడే మలినాలు, శరీరంలో జరిగే జీవక్రియలో ఏర్పడే వ్యర్థ పదార్థాలను ఎప్పటికప్పుడూ తొలగించి ఆరోగ్యంగా ఉండేలా కిడ్నీలు సాయంచేస్తాయి. అయితే, ఇటీవల కాలంలో అనేక కారణాల వల్ల చాలా మంది కిడ్నీ సంబంధిత సమస్యలతో బాధపడుతున్నారు. దీనికి కారణం సరైన ఆహారం తీసుకోకపోవడం, అధిక రక్తపోటు అని చాలా మంది అనుకుంటారు. కానీ, రోజూవారీ జీవితంలో ఉపయోగించే కొన్ని వస్తువుల వల్ల కూడా మన మూత్ర పిండాలు దెబ్బతింటాయని నిపుణులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలోనే అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం.ఫెయిర్ నెస్ క్రీములు: చాలా మంది ఉపయోగించే ఫెయిర్ నెస్ క్రీముల వల్ల కిడ్నీలు దెబ్బతింటాయని నిపుణులు అంటున్నారు. ఇందులో మెలనిన్ ఉత్పత్తిని అడ్డుకునేందుకు వాడే హానికారక మెర్క్యురీ అధికంగా ఉంటుందని.. దీనిని చర్మం గ్రహించడం వల్ల శరీరంలోకి చేరి కిడ్నీలు చెడిపోయే ప్రమాదం ఉందని వెల్లడించారు. దీర్ఘకాలం పాటు మెర్క్యురీతో కూడిన సౌందర్య ఉత్పత్తులను వాడడం వల్ల కిడ్నీ ఫెయిల్ అయ్యే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు. అందుకోసమే ఇలాంటి ఉత్పత్తులు కొనేముందు అందులోని పదార్థాలను చూడాలని.. అవసరమైతే డెర్మటాలజిస్ట్‌ను సంప్రదించాలని సూచించారు.

**హెర్బల్ సప్లిమెంట్లు :** హెర్బల్ సప్లిమెంట్లను ఫార్మా మందులకు ప్రత్యామ్నాయంగా భావిస్తుంటారు చాలా మంది. అయితే, వీటిపై నేచురల్, హెర్బల్ అని పెట్టినా సరే.. సరిగ్గా పరీక్షించకపోవడం వల్ల కొన్ని ఉత్పత్తుల్లో హానికారక రసాయనాలు కలిపే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. ఇందులో ఆర్సనిక్, లెడ్, మెర్క్యురీ వంటి విషపూరిత పదార్థాలను వాడడం వల్ల అవి శరీరంలో పేరుకుపోయి కిడ్నీలను దెబ్బతీస్తాయని తెలిపారు. అందుకే హెర్బల్ ఉత్పత్తులను వాడే ముందు డాక్టర్లను సంప్రదించాలని.. మంచి పేరున్న బ్రాండ్ ఉత్పత్తులను వాడాలని సూచిస్తున్నారు.

**పెయిన్ కిల్లర్స్ :** మనలో చాలా మంది తల, కండరాల నొప్పులు లేదా ఇతర ఇబ్బందులు ఎదురైనప్పుడు నేరుగా షాపునకు వెళ్లి పెయిన్ కిల్లర్స్ తీసుకుంటారు. అయితే, ఈ మందులు స్వల్పకాలం నొప్పిని తగ్గించినా.. దీర్ఘకాలంలో అనేక ఇబ్బందులను తెస్తాయని నిపుణులు వెల్లడించారు. వీటిని ఎక్కువగా తీసుకోవడం వల్ల కిడ్నీలు దెబ్బతినే ప్రమాదం ఉందని వివరిస్తున్నారు. వీటిని తరచూగా తీసుకోవడం వల్ల కిడ్నీలకు రక్త సరఫరాను తగ్గి ఫలితంగా కిడ్నీలు ఫెయిల్ అయ్యే అవకాశం ఉందని తెలిపారు.

**గ్రీన్ టీ :** ప్రపంచంలోనే ఆరోగ్యకరమైన పానీయాల్లో గ్రీన్ టీకి ప్రత్యేక స్థానం ఉంటుంది. ఇందులోని యాంటీ ఆక్సిడెంట్ల వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని నిపుణులు అంటుంటారు. కానీ, గ్రీన్ టీని ఎక్కువగా తాగడం వల్ల (రోజుకు అర లీటర్ కంటే ఎక్కువ) కిడ్నీలు ఫెయిల్ అవుతాయని మీకు తెలుసా? ఇందులో ఉండే ఆక్సలెట్స్.. క్యాల్షియంతో కలిసి కిడ్నీలో రాళ్లు ఏర్పడేలా చేస్తాయని వెల్లడించారు. అలా అని మొత్తంగా గ్రీన్ టీని మానేయాల్సిన అవసరం లేదని.. కానీ ఎక్కువ మోతాదులో తీసుకోకూడదని సూచిస్తున్నారు. మీకు ఇప్పటికే కిడ్నీలో రాళ్లు సమస్య ఉంటే తక్కువ మోతాదులో తాగాలని సలహా ఇస్తున్నారు.

**ప్రొటీన్ సప్లిమెంట్లు :** పోషకాహార లోపం ముఖ్యంగా జిమ్‌కు వెళ్లేవారు వ్యాయామంలో భాగంగా ప్రొటీన్ సప్లిమెంట్లను తీసుకుంటారు. కండరాలు పెరగడానికి చాలా మంది పౌడర్లు, షేక్స్ తీసుకుంటారు. అయితే, వీటిని అతిగా తీసుకోవడం వల్ల కిడ్నీలపై తీవ్ర ప్రభావం పడుతుందని నిపుణులు అంటున్నారు. మనం తీసుకునే ప్రొటీన్లను ఫిల్టర్ చేసే బాధ్యత కిడ్నీలపై ఉంటుంది. ఈ క్రమంలోనే ప్రొటీన్లు ఎక్కువగా తీసుకోవడం వల్ల వాటిని ఫిల్టర్ చేయలేక కిడ్నీపై ఒత్తిడి పెరిగి సమస్యలు వస్తాయని వివరించారు. అందుకే వీటిని మరీ ఎక్కువగా కాకుండా.. తగిన మోతాదులో తీసుకోవాలని అవసరమైతే వైద్యులను సంప్రదించాలని సూచిస్తున్నారు.హెయిర్ స్ట్రెయిటెనింగ్ ఉత్పత్తులు: కొంతమంది తరచూగా హెయిర్ స్ట్రెయిటెనింగ్ చేసుంకుంటారు. ఇందుకోసం మార్కెట్లో దొరికే కొన్ని ఉత్పత్తులను వాడుతుంటారు. అయితే, ఇందులో ఉండే గ్లైయాక్జాలిక్ యాసిడ్ చర్మం ద్వారా శరీరంలోకి చేరి కిడ్నీలను దెబ్బ తీస్తాయని వెల్లడిస్తున్నారు.



# బంగారం ధరలు తగ్గాయి

### కొనుగోలుపై బులియన్ నిపుణులు కీలక సూచన

బంగారం ధరలు భారీ మార్పులకు లోనవుతున్నాయి. నిన్న పెరిగిన ధరలు నేడు తగ్గుతున్నాయి. అదే సమయంలో రేపు ఊహించని పెరుగుదలకు రెడీ అవుతున్నాయి. దీనికి ప్రధాన కారణం ఏంటంటే ప్రపంచ వ్యాప్తంగా నెలకున్న ఉద్రిక్తతలు. అమెరికా – ఇరాన్ మధ్య వివాదం చిలికి చిలికి యుద్ధంగా మారడం ముఖ్యమైన కారణంగా చెప్పవచ్చు. ఈ నేపథ్యంలోనే పెట్టుబడి దారులు కొన్నిసార్లు సురక్షిత స్వర్గధామాల వైపు తమ పెట్టుబడులను మళ్లిస్తున్నారు. కొన్నిసార్లు బలమైన డాలర్ కారణంగా బంగారం నుంచి పెట్టుబడులను విరమించుకుంటున్నారు. సాధారణంగా ప్రపంచ వ్యాప్తంగా పరిస్థితులు తారుమారైనప్పుడు ఎక్కువగా బంగారాన్ని కొనుగోలు చేస్తుంటారు. దీంతో పసిడి ధరలు పైకి ఎగబాకుతుంటాయి. ఈ రోజు బంగారం ధరల విషయానికి వస్తే.. డాలర్ విలువ పుంజుకోవడంతో బంగారం ధర తగ్గింది. పెట్టుబడిదారులు తమ ఇన్వెస్ట్ ఎక్కువ శాతం డాలర్ ఆధారిత ఆస్తుల వైపు మళ్లించడంతో బంగారం ధరలు కాస్త తగ్గుముఖం పట్టాయి. అయితే కొనుగోలు కోసం మరి కొంత సమయం వేచి చూడాలని బులియన్ నిపుణులు చెబుతున్నారు. ఇంకా తగ్గే ఛాన్స్ ఉందని చెబుతున్నారు. మార్చి 5, గురువారం దేశంలో బంగారం ధరలను పరిశీలిస్తే..24 క్యారట్ల గ్రాము +శీశ్రీం ధర రూ.98 తగ్గి రూ.16,353 వద్ద ట్రేడ్ అవుతోంది. ఇక 22 క్యారట్ల గ్రాము బంగారం ధర రూ.90 తగ్గి రూ.14,990 వద్ద ట్రేడ్ అవుతోంది. అలాగే 18 క్యారట్ల గ్రాము బంగారం ధర రూ.73 తగ్గి రూ.12,265 వద్ద ట్రేడ్ అవుతోంది. 100 గ్రాముల 24 క్యారట్ల బంగారం ధర 9,800 తగ్గి రూ.16,35,300 వద్ద ట్రేడ్ అవుతోంది. అలాగే 22 క్యారట్ల బంగారం ధర 100 గ్రాములు రూ.9,000 తగ్గి రూ. 14,99,000 వద్ద ట్రేడ్ అవుతోంది. 18 క్యారట్ల బంగారం ధర 100 గ్రాములు రూ.7,300 తగ్గి రూ.12,26,500 వద్ద ట్రేడ్ అవుతోంది. హైదరాబాద్ నగరంలో నేడు బంగారం ధరలను ఓ సారి పరిశీలిస్తే.. 10 గ్రాముల 24 క్యారట్ల బంగారం ధర రూ.980 తగ్గి రూ.1,63,530 దగ్గర ట్రేడ్ అవుతోంది. అలాగే 10 గ్రాముల 22 క్యారట్ల బంగారం ధర రూ.900 తగ్గి రూ.1,49,900 పలుకుతోంది. ఇక 10 గ్రాముల 18 క్యారట్ల బంగారం ధర రూ.730 తగ్గి రూ.1,23,380 గా నమోదైంది. విజయవాడ నగరంలో బంగారం ధరలను ఓ సారి పరిశీలిస్తే.. 10 గ్రాముల 24 క్యారట్ల బంగారం ధర రూ.980 తగ్గి రూ.1,63,530 దగ్గర ట్రేడ్ అవుతోంది. అలాగే 10 గ్రాముల 22 క్యారట్ల బంగారం ధర రూ.900 తగ్గి రూ.1,49,900 పలుకుతోంది. ఇక 10 గ్రాముల 18



క్యారట్ల బంగారం ధర రూ.730 తగ్గి రూ.1,23,380 గా నమోదైంది. చెన్నైలో 10 గ్రాముల 24 క్యారట్ల బంగారం ధర రూ.1,64,950 దగ్గర ట్రేడ్ అవుతోంది. అలాగే 10 గ్రాముల 22 క్యారట్ల బంగారం ధర రూ.1,51,200 పలుకుతోంది. ఇక 10 గ్రాముల 18 క్యారట్ల బంగారం ధర రూ.1,30,390 గా నమోదైంది. బంగారంపై షాకిస్తున్న వరల్డ్ గోల్డ్ కౌన్సిల్ రిపోర్ట్.. వచ్చే 15 రోజులు పసిడి ప్రియుల గుండెల్లో దడదడ.. ముంబై నగరంలో నేడు బంగారం ధరలను ఓ సారి పరిశీలిస్తే.. 10 గ్రాముల 24 క్యారట్ల బంగారం ధర రూ.980 తగ్గి రూ.1,63,530 దగ్గర ట్రేడ్ అవుతోంది. అలాగే 10 గ్రాముల 22 క్యారట్ల బంగారం ధర రూ.900 తగ్గి రూ.1,49,900 పలుకుతోంది. ఇక 10 గ్రాముల 18 క్యారట్ల బంగారం ధర రూ.730 తగ్గి రూ.1,23,380 గా నమోదైంది. ఇక ఢిల్లీలో 10 గ్రాముల 24 క్యారట్ల బంగారం ధర రూ.1,63,680 దగ్గర ట్రేడ్ అవుతోంది. అలాగే 10 గ్రాముల 22 క్యారట్ల బంగారం ధర రూ.1,50,050 పలుకుతోంది. ఇక 10 గ్రాముల 18 క్యారట్ల బంగారం ధర రూ.1,22,800 గా నమోదైంది. ఇక అహమ్మదాబాద్ లో 10 గ్రాముల 24 క్యారట్ల బంగారం ధర రూ.1,63,580 దగ్గర ట్రేడ్ అవుతోంది. అలాగే 10 గ్రాముల 22 క్యారట్ల ధర రూ.1,49,950 పలుకుతోంది. ఇక 10 గ్రాముల 18 క్యారట్ల బంగారం ధర రూ.1,22,700 గా నమోదైంది. మీ ఏరియాలో బంగారం ధరలు తెలుసుకోవాలనుకుంటే ఈ లింక్ మీద క్లిక్ చేసి తెలుసుకోవచ్చు బెంగళూరు నగరంలో బంగారం ధరలను ఓ సారి పరిశీలిస్తే..10 గ్రాముల 24 క్యారట్ల బంగారం ధర రూ.980 తగ్గి రూ.1,63,530 దగ్గర ట్రేడ్ అవుతోంది. అలాగే 10 గ్రాముల 22 క్యారట్ల బంగారం ధర రూ.900 తగ్గి రూ.1,49,900 పలుకుతోంది. ఇక 10 గ్రాముల 18 క్యారట్ల బంగారం ధర రూ.730 తగ్గి రూ.1,23,380 గా నమోదైంది. కలకత్తా నగరంలో ధరలను ఓ సారి పరిశీలిస్తే..10 గ్రాముల 24 క్యారట్ల బంగారం ధర రూ.980 తగ్గి రూ.1,63,530 దగ్గర ట్రేడ్ అవుతోంది. అలాగే 10 గ్రాముల 22 క్యారట్ల బంగారం ధర రూ.900 తగ్గి రూ.1,49,900 పలుకుతోంది. ఇక 10 గ్రాముల 18 క్యారట్ల బంగారం ధర రూ.730 తగ్గి రూ.1,23,380 గా నమోదైంది. విశాఖ నగరంలో బంగారం ధరలను ఓ సారి పరిశీలిస్తే..10 గ్రాముల 24 క్యారట్ల బంగారం ధర రూ.980 తగ్గి రూ.1,63,530 దగ్గర ట్రేడ్ అవుతోంది. అలాగే 10 గ్రాముల 22 క్యారట్ల బంగారం ధర రూ.900 తగ్గి రూ.1,49,900 పలుకుతోంది. ఇక 10 గ్రాముల 18 క్యారట్ల బంగారం ధర రూ.730 తగ్గి రూ.1,23,380 గా నమోదైంది.

## అంతర్జాతీయ ఉద్రిక్తతలున్నా.. లాభాల్లో స్టాక్ మార్కెట్లు

**ఇవాళ ఉదయం లాభాలతో ప్రారంభమైన స్టాక్ మార్కెట్లు**

**సెన్సెక్స్ 246, నిఫ్టీ 84 పాయింట్ల వృద్ధి**

**మధ్యప్రాచ్య ఉద్రిక్తతలున్నా సానుకూలంగా స్పందించిన సూచీలు**

**ఐటీ, ఎఫ్ఎంసీజీ మినహా అన్ని రంగాల షేర్లలో కొనుగోళ్లు**

**ఆసియా, అమెరికా మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలు**



మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతలు కొనసాగుతున్నప్పటికీ ఆసియా మార్కెట్ల నుంచి వచ్చిన సానుకూల సంకేతాలతో దేశీయ స్టాక్ మార్కెట్లు ఇవాళ లాభాలతో ప్రారంభమయ్యాయి. ఉదయం 9.30 గంటల సమయానికి సెన్సెక్స్ 246 పాయింట్ల లాభంతో 79,362 వద్ద, నిఫ్టీ 84 పాయింట్లు పెరిగి 24,565 వద్ద ట్రేడవుతున్నాయి. మధ్యప్రాచ్యంలో పెరుగుతున్న ఘర్షణల భయాలతో నిన్న సెషన్‌లో సూచీలు నష్టాలతో ముగిసిన విషయం తెలిసిందే.ఉదయం ట్రేడింగ్‌లో ఐటీ, ఎఫ్ఎంసీజీ రంగాల సూచీలు మినహా మిగతావన్నీ లాభాల్లో కొనసాగుతున్నాయి. ముఖ్యంగా నిఫ్టీ మెటల్ 1.23 శాతం, ఆయిల్ అండ్ గ్యాస్ సూచీ 1.43 శాతం మేర లాభపడి మార్కెట్లకు మద్దతుగా నిలిచాయి. మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు కూడా 1 శాతానికి పైగా లాభాలతో రాణిస్తున్నాయి.హార్ముజ్ జలసంధి మూసివేత భయాలతో ముడి చమురు ధరలు భారీగా పెరిగాయి. దీని ప్రభావంతో డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ గత సెషన్‌లో 92.18కి పడిపోయినా, ప్రస్తుతం 91.66 వద్ద స్థిరపడింది. మరోవైపు అమెరికా, ఆసియా మార్కెట్లు లాభాలతో ట్రేడ్ అవ్వడం దేశీయ మార్కెట్ల సెంటిమెంట్‌ను బలపరిచింది.టెక్నికల్‌గా నిఫ్టీకి 24,600-24,650 స్థాయిల వద్ద నిరోధం, 24,300-24,350 వద్ద మద్దతు ఉందని మార్కెట్ నిపుణులు విశ్లేషిస్తున్నారు. ఇక, మార్చి 4న విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు రూ. 8,752 కోట్ల విలువైన షేర్లను విక్రయించగా, దేశీయ సంస్థాగత ఇన్వెస్టర్లు రూ. 12,068 కోట్ల విలువైన షేర్లను కొనుగోలు చేశారు.

# హోర్ముజ్ జలసంధిలో నిలిచిన ఆయిల్ ట్యాంకర్లు

### ఇదంతా అమెరికా వ్యూహంలో భాగమేనా

ప్రస్తుతం పశ్చిమాసియాలో కొనసాగుతున్న ఇరాన్ యుద్ధం కేవలం రెండు దేశాల మధ్య పోరాటం మాత్రమే కాదు, ఇది ప్రపంచ ఇంధన వ్యవస్థను కుదిపేస్తున్న ఒక భారీ భౌగోళిక రాజకీయ వ్యూహంగా మారుతోంది. ప్రపంచంలోనే అత్యంత కీలకమైన చమురు రవాణా మార్గం 'స్ట్రెయిట్ ఆఫ్ హోర్ముజ్' గుండా ట్యాంకర్ల రాకపోకలు అకస్మాత్తుగా నిలిచిపోవడం ఇప్పుడు అంతర్జాతీయ చర్చకు దారితీసింది. ఎనర్జీ ఎకనామిస్ట్ అనస్ అల్హాజీ విశ్లేషణ ప్రకారం.. ఈ సంక్షోభం వెనుక అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఒక రహస్య అజెండాను అమలు చేస్తున్నారా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. యుద్ధం కంటే ఇదే ప్రమాదకరం సాధారణంగా యుద్ధం అంటే బాంబు దాడులు, క్షిపణి దాడులు అనుకుంటాం. కానీ, ఈసారి ఇరాన్ నేరుగా ట్యాంకర్లపై దాడి చేయకముందే.. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో ఒక 'ఫైనాన్షియల్ షాక్' తగిలింది. ప్రముఖ యూరోపియన్ ఇన్సూరెన్స్ కంపెనీలు హోర్ముజ్ జలసంధి గుండా వెళ్లే నౌకలకు 'వార్ రిస్క్ కవరేజ్'ను రద్దు చేశాయి లేదా ప్రీమియం ధరలను విపరీతంగా పెంచేశాయి. దీనివల్ల నౌకల యజమానులు తమ ట్యాంకర్లను నడపడం ఆపేశారు. ఫలితంగా ప్రపంచవ్యాప్త ముడి చమురు, ఎల్ఎన్జీ, ఎరువుల సరఫరా స్తంభించిపోయింది. ట్రంప్ మౌనం వెనుక మర్మమేంటి? ముడి చమురు ధరలు పెరిగితే సాధారణంగా విమర్శలు గుప్పించే డొనాల్డ్ ట్రంప్, ఈ ఇన్సూరెన్స్ సంక్షోభంపై మౌనంగా ఉండటం ఆశ్చర్య కలిగిస్తోంది. అమెరికా నౌకాదళం ద్వారా ట్యాంకర్లకు రక్షణ కల్పిస్తామని ఆయన ప్రతిపాదించారు. ఇది 1980ల నాటి కోల్డ్ వార్ వ్యూహాన్ని గుర్తుకు తెస్తోంది. అయితే ఇలా సైనిక రక్షణతో నౌకలను నడపడం వల్ల రవాణా ఖర్చులు భారీగా పెరుగుతాయి. దీనివల్ల గల్ఫ్ దేశాల ఆయిల్ కంటే అమెరికా నుంచి వచ్చే ఆయిల్, గ్యాస్ మార్కెట్లో పోటీని ఇచ్చే స్థాయికి చేరుకుంటాయి. అంటే ఈ సంక్షోభం వల్ల పరోక్షంగా అమెరికా ఎనర్జీ మార్కెట్ లాభపడుతోంది. భారత్ పై పడనున్న తీవ్ర ప్రభావం ఈ ఇరాన్ యుద్ధం కారణంగా భారత్ 'క్రాస్ హెయిర్స్' (లక్ష్యం)లో ఉన్నట్లు విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. భారత్ తన ఎరువుల దిగుమతుల్లో నాలుగో వంతు హోర్ముజ్ జలసంధి ద్వారానే పొందుతుంది. గ్యాస్ సరఫరాలో అంతరాయం కలగడంతో.. భారత అధికారులు ఇప్పటికే ఎరువుల ఉత్పత్తిదారులను గ్యాస్ వినియోగం తగ్గించుకోవాలని ఆదేశించారు. సరిగ్గా పంటలు వేసే సమయంలో ఈ ఎరువుల కొరత ఏర్పడితే, వ్యవసాయ ఉత్పత్తి పడిపోయే ప్రమాదం ఉంది. అప్పుడు భారత్ ఆహార ఉత్పత్తుల కోసం



అమెరికాపై ఆధారపడాల్సి వస్తుంది. వాషింగ్టన్ చాకచక్యంగా కోరుకుంటున్న ఫలితం ఇదేనని అల్హాజీ అభిప్రాయపడ్డారు. ఆకాశాన్ని తాకనున్న ఆయిల్ ధరలు? ప్రస్తుతం చమురు ధరలపై భౌగోళిక రాజకీయ రిస్క్ ప్రీమియం బ్యారెల్‌కు 18 డాలర్ల వరకు ఉంది. ఒకవేళ హోర్ముజ్ జలసంధిలో సరఫరా పునరుద్ధరించబడకపోతే.. ముడి చమురు ధర బ్యారెల్‌కు 100 డాలర్ల పైకి చేరుకోవచ్చని ఉడ్ మెకెంజీ వంటి సంస్థలు హెచ్చరిస్తున్నాయి. ఇది కేవలం ఇంధన ధరలకే పరిమితం కాకుండా ప్రపంచవ్యాప్తంగా తీవ్రమైన ఆర్థిక, రాజకీయ సంక్షోభానికి దారితీయవచ్చు. ఈ ఇరాన్ యుద్ధం ఎప్పుడు ముగుస్తుందో, సరఫరా గొలుసు మళ్ళీ ఎప్పుడు గాడిలో పడుతుందోనని ప్రపంచ దేశాలు ఆందోళనతో వేచి చూస్తున్నాయి.

## యుద్ధ భయాలతో మార్కెట్ల 'బ్లడ్ బాత్'.. నిమిషాల్లో రూ. 6.6 లక్షల కోట్లు ఆవిరి!


**ఇరాన్-ఇజ్రాయెల్ యుద్ధంతో కుప్పకూలిన స్టాక్ మార్కెట్లు**

**నిమిషాల్లోనే రూ. 6.6 లక్షల కోట్ల సంపద ఆవిరి**

**రికార్డు స్థాయికి పడిపోయిన రూపాయి.. పెరిగిన ముడి చమురు ధరలు**

**ఆటో, విమానయాన రంగాల షేర్లు భారీగా పతనం**

**నష్టాల మార్కెట్లోనూ లాభపడిన రక్షణ రంగ షేర్లు**



హోలీ సెలవుల తర్వాత బుధవారం ప్రారంభమైన భారత స్టాక్ మార్కెట్లు కుప్పకూలిపోయాయి. పశ్చిమాసియాలో ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య యుద్ధం తీవ్రరూపం దాల్చడం, అమెరికా సైనిక చర్యలు ఉద్ధృతం చేయడంతో భయాందోళనకు గురైన ఇన్వెస్టర్లు అమ్మకాలకు తెగబడ్డారు. దీంతో సూచీలు భారీగా కుప్పకూలాయి.ట్రేడింగ్ ప్రారంభమైన తొలి నిమిషాల్లోనే సెన్సెక్స్ ఒకానొక దశలో 1,600 పాయింట్లకు పైగా పతనమైంది. నిఫ్టీ కూడా కీలకమైన 24,500 స్థాయికి దిగజారింది. ఈ భారీ అమ్మకాల ఒత్తిడితో కేవలం కొన్ని నిమిషాల్లోనే ఇన్వెస్టర్ల సంపద సుమారు రూ. 6.6 లక్షల కోట్లు హరించుకుపోయింది. యుద్ధం కారణంగా గల్ఫ్ నుంచి చమురు సరఫరాకు ఆటంకం ఏర్పడుతుందనే ఆందోళనలతో అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడ్ ఆయిల్ ధర బ్యారెల్‌కు 82 డాలర్లకు చేరింది. దీని ప్రభావంతో డాలర్‌తో రూపాయి మారకం విలువ రికార్డు స్థాయిలో 91.50కి పడిపోయింది. ఇది దేశంలో ద్రవ్యోల్బణానికి దారితీయవచ్చని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు.ముడిచమురు ధరల పెరుగుదల ప్రభావంతో ఆటోమొబైల్, విమానయానం, పెయింట్స్, కెమికల్స్ రంగాల షేర్లు తీవ్రంగా నష్టపోయాయి. అయితే, మార్కెట్ మొత్తం నష్టాల్లో ఉన్నప్పటికీ రక్షణ రంగ షేర్లు మాత్రం లాభాల్లో దూసుకెళ్లాయి. యుద్ధం కారణంగా ఆర్డర్లు పెరుగుతాయన్న అంచనాలతో భారత్ ఎలక్ట్రానిక్స్ హిందుస్థాన్ ఏరోనాటిక్స్ వంటి షేర్లు లాభపడ్డాయి. మరోవైపు, ఈ యుద్ధం మరో 4-5 వారాలు కొనసాగవచ్చని ట్రంప్ చేసిన వ్యాఖ్యలు మార్కెట్ సెంటిమెంట్‌ను మరింత బలహీనపరుస్తున్నాయి.

# పెంటగాన్ డీల్ ఎఫెక్ట్

### చాట్ జీపీటని వదిలేస్తున్న మిలియన్ల మంది యూజర్లు! అసలేం జరిగింది?

ప్రపంచవ్యాప్తంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగంలో సంచలనం సృష్టించిన చాట్ జీపీట ఇప్పుడు తీవ్రమైన వ్యతిరేకతను ఎదుర్కొంటోంది. అమెరికా రక్షణ శాఖ ప్రధాన కార్యాలయం 'పెంటగాన్'తో కుదుర్చుకున్న ఒక వివాదాస్పద ఒప్పందమే దీనికి ప్రధాన కారణం. ఈ ఒప్పందంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఇప్పటికే 25 లక్షల మందికి పైగా యూజర్లు తాము ఇకపై ఈ చాట్‌బాట్ ను వాడబోమని ప్రతిజ్ఞ చేయడం టెక్ ప్రపంచంలో కలకలం రేపుతోంది. అసలు వివాదం ఏమిటి? గత వారం సంస్థ అమెరికా రక్షణ శాఖతో ఒక కీలక ఒప్పందంపై సంతకం చేసింది. దీని ప్రకారం, పెంటగాన్ తన క్లాసిఫైడ్ నెట్‌వర్క్‌లలో మోడల్‌ను ఉపయోగించుకునే అవకాశం ఉంటుంది. అయితే ఈ ఏఐ టెక్నాలజీని నిఘా కోసం లేదా యుద్ధ సంబంధిత కార్యకలాపాల కోసం వాడుతారేమో అన్న భయం యూజర్లలో మొదలైంది. సోషల్ మీడియాలో వస్తున్న సంతకాలు, యాప్ వినియోగ డేటా ప్రకారం.. ప్రజలు ఓపెన్ ఏఐ తీసుకున్న ఈ నిర్ణయం పట్ల తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. రికార్డు స్థాయిలో అన్‌ఇన్‌స్టాల్‌లు సెన్సార్ టవర్ నివేదిక ప్రకారం.. ఈ ఒప్పందం వార్త బయటకు వచ్చిన మరుసటి రోజే అమెరికాలో మొబైల్ యాప్ అన్‌ఇన్‌స్టాల్‌లు ఏకంగా 295 శాతం పెరిగాయి. చాలా మంది యూజర్లు తమ ప్రైవసీకి భంగం కలుగుతుందని భావిస్తూ, ప్రత్యామ్నాయంగా ఉన్న ఆంత్రోపిక్ సంస్థకు చెందిన 'క్లాడ్' చాట్‌బాట్ వైపు మళ్లుతున్నారు. దీంతో యాపిల్ యాప్ స్టోర్ చార్ట్‌లలో 'క్లాడ్' అగ్రస్థానానికి చేరుకోవడం గమనార్హం. ఆంత్రోపిక్ తిరస్కరణ ఆమోదం ఆసక్తికరమైన విషయం ఏమిటంటే.. మొదట పెంటగాన్ ఈ డీల్ కోసం ఆంత్రోపిక్ సంస్థను సంప్రదించింది. అయితే తమ ఏఐ మోడల్‌ను నిఘా కోసం వాడటం తమ ప్రజాస్వామ్య విలువలకి విరుద్ధమని ఆ సంస్థ నిరాకరించింది.ఆ వెంటనే ఈ ఒప్పందానికి గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం విమర్శలకు




దారితీసింది. ఇది కేవలం వ్యాపార అవకాశంగా చూసి తీసుకున్న నిర్ణయమని, యూజర్ల భద్రతను పక్కన పెట్టారని నెటిజన్లు మండిపడుతున్నారు. శామ్ ఆల్ట్‌మాన్ వివరణ.. మార్పులు.. యూజర్ల నుంచి వస్తున్న తీవ్ర వ్యతిరేకత చూసి సీఈఓ శామ్ ఆల్ట్‌మాన్ సోషల్ మీడియా వేదికగా స్పందించారు. ఈ ఒప్పందాన్ని అంత తొందరగా ప్రకటించి ఉండాల్సింది కాదని, అది కొంత అస్పష్టంగా ఉండిపోయిందని ఆయన ఒప్పుకున్నారు. ప్రస్తుతం ఈ ఒప్పందంలో మార్పులు చేస్తున్నట్లు కంపెనీ వర్గాలు వెల్లడించాయి. ముఖ్యంగా నేషనల్ సెక్యూరిటీ ఏజెన్సీ వంటి సంస్థలు సామూహిక నిఘా కోసం ఈ టెక్నాలజీని వాడకుండా కఠినమైన నిబంధనలు విధిస్తున్నట్లు తెలుస్తోంది. ఆంత్రోపిక్ ఆఫర్.. ఇక మరోపక్క యాప్ స్టోర్‌లో చాట్ జీపీటని వెనక్కి నెట్టి అగ్రస్థానానికి చేరుకున్న తరుణంలో, ఆంత్రోపిక్ సంస్థ తన వినియోగదారులకు ఒక అదిరిపోయే వార్తను అందించింది. ఇప్పటివరకు కేవలం పెయిడ్ యూజర్లకు మాత్రమే అందుబాటులో ఉన్న 'మెమరీ' ఫీచర్‌ను ఇప్పుడు అందరికీ ఉచితంగా అందుబాటులోకి తెచ్చింది. దీనివల్ల క్లాడ్ మీ గత సంభాషణలను, ప్రాధాన్యతలను గుర్తుంచుకుని మరింత మెరుగ్గా స్పందిస్తుంది. అంతేకాకుండా, యూజర్లు తమ ఇతర చాట్‌బాట్‌ల నుంచి పాత డేటాను లేదా మెమరీలను క్లాడ్‌లోకి నేరుగా ఇంపోర్ట్ చేసుకునే సౌకర్యాన్ని కూడా కల్పించింది. ఇది యూజర్లకు చాలా సులభంగా మారనుంది. ఏది ఏమైనా మొన్నటివరకూ తిరుగులేని శక్తిగా వెలిగిన చాట్ జీపీటీకి ఇప్పుడు తన సొంత యూజర్ల నుంచే ఇలాంటి నిరసన ఎదురుకావడం ఏఐ భవిష్యత్తుపై కొత్త చర్చలకు దారితీస్తోంది. టెక్నాలజీ అభివృద్ధి చెందుతున్న కొద్దీ నైతిక విలువలు , ప్రైవసీ ఎంత ముఖ్యమో ఈ ఘటన మరోసారి నిరూపించింది.

## మియామిలో జుకర్‌బర్గ్ 'రాజ ప్రాసాదం'

**1400 కోట్ల రికార్డు డీల్!**

**మియామిలోని 'బిలియనీర్ బంకర్'లో జుకర్‌బర్గ్ భారీ కొనుగోలు**

**సుమారు రూ.1415 కోట్లతో విలాసవంతమైన భవనం సొంతం**

**జెఫ్ బెజోస్, టామ్ బ్రాడీల సరసన చేరిన మెటా అధినేత**

**కాలిఫోర్నియా పన్నుల నుంచి తప్పించుకునేందుకే ఈ మార్పని విశ్లేషణ**

**ఈ ఏడాది చివరి నాటికి కొత్త ఇంట్లోకి మారే అవకాశం!**



మెటా అధినేత మార్క్ జుకర్‌బర్గ్ ఫ్లోరిడా రియల్ ఎస్టేట్ మార్కెట్‌లో సంచలనం సృష్టించారు. మియామిలోని అత్యంత ఖరీదైన, భద్రత కలిగిన 'ఇండియన్ క్రీక్ ఐలాండ్'లో ఏకంగా 170 మిలియన్ డాలర్లు (దాదాపు రూ.1,415 కోట్లు) వెచ్చించి ఒక విలాసవంతమైన భవనాన్ని కొనుగోలు చేశారు. మియామి-డేడ్ కౌంటీ చరిత్రలోనే ఇది అత్యంత ఖరీదైన ఇంటి ఒప్పందంగా రికార్డు సృష్టించింది.'బిలియనీర్ బంకర్'గా ప్రసిద్ధి చెందిన ఈ ద్వీపంలో ప్రస్తుతం ఈ భవనం నిర్మాణ దశలో ఉంది. 1.84 ఎకరాల విస్తీర్ణంలో నిర్మిస్తున్న ఈ మెగా మాన్షన్‌లో 9 బెడ్‌రూమ్‌లు, 11 బాత్‌రూమ్‌లు, వాటర్ ఫ్రంట్ స్విమ్మింగ్ పూల్, ప్రైవేట్ డాక్ వంటివి ఉన్నాయి. అత్యాధునిక జిమ్, హెయిర్ సెలూన్‌తో పాటు లైబ్రరీలో ఒక రహస్య మార్గాన్ని కూడా ఏర్పాటు చేస్తుండటం దీని ప్రత్యేకత.ఈ ద్వీపంలో కేవలం 40 ఇళ్లు మాత్రమే ఉంటాయి. నివాసితుల కోసం ప్రత్యేక పోలీస్ దళంతో అత్యున్నత స్థాయి భద్రత కల్పిస్తారు. ఇప్పటికే అమెజాన్ అధినేత జెఫ్ బెజోస్ ఇక్కడ రెండు ఇళ్లు కొనుగోలు చేయగా, ఇప్పుడు జుకర్‌బర్గ్ కూడా ఆయనకు సమీపంలోనే నివాసం ఏర్పాటు చేసుకుంటున్నారు.కాలిఫోర్నియాలో బిలియనీర్లపై 5 శాతం అదనపు పన్ను విధించే ప్రతిపాదన రావడంతోనే జుకర్‌బర్గ్, బెజోస్ వంటి టెక్ దిగ్గజాలు తక్కువ పన్నులున్న ఫ్లోరిడాకు మకాం మారుస్తున్నారని విశ్లేషకులు భావిస్తున్నారు. 2026 చివరి నాటికి జుకర్‌బర్గ్ తన భార్య ప్రిసిల్లా చాన్‌తో కలిసి ఈ కొత్త భవనంలోకి మారే అవకాశం ఉందని సమాచారం.



# రామ్ చరణ్ పెద్ది మూవీ.. 24 గంటల్లోనే రికార్డ్

రామ్ చరణ్ హీరోగా వస్తోన్న స్పోర్ట్స్ యాక్షన్ డ్రామా పెద్ది. ఈ చిత్రంలో జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఉప్పెన ఫేమ్ బుచ్చిబాబు దర్శకత్వంలో ఈ మూవీని తెరకెక్కిస్తున్నారు. ఇప్పటికే రిలీజైన చికిరి చికిరి సాంగ్ ఆడియన్స్‌ను ఓ ఊపు ఊపేసింది. వ్యూస్ పరంగా రికార్డ్ స్థాయిలో దూసుకెళ్లింది. తాజాగా రిలీజైన రైరై రారా అంటూ సాగే సాంగ్ సైతం సరికొత్త రికార్డులు సృష్టిస్తోంది. ఈ పాట రిలీజైన కొన్ని గంటల్లోనే అత్యధిక వ్యూస్‌తో దూసుకెళ్తోంది. ఈ సాంగ్ విడుదలైన 24 గంటల్లోనే 31 మిలియన్ల వ్యూస్, 5లక్షల 30వేల లైక్స్‌ను సొంతం చేసుకుంది. కాగా.. ఈ పాటకు అనంత శ్రీరామ్ లిరిక్స్ అందించగా.. ఏఆర్ రెహమాన్ పాడారు. ఈ మోటివేషనల్ సాంగ్‌ను రెహమాన్ కంపోజ్ చేశారు. ఈ రూరల్ స్పోర్ట్స్ డ్రామా ఏప్రిల్ 30న థియేటర్లలో సందడి చేయనుంది.



# మనుషుల కంటే అడవే నయం

సినిమా షూటింగ్‌లు, గ్లామర్ మెరుపులు, వందల మంది మనుషుల మధ్య బిజీగా గడిపే నటి మాళవిక మోహనన్‌లో ఒక అద్భుతమైన వైల్డ్‌లైఫ్ ఫోటోగ్రాఫర్ దాగి ఉన్నారు.తాజాగా, ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమె జంతువుల పట్ల తనకున్న ప్రేమను పంచుకున్నారు. జపాన్‌కు చెందిన 'పంచ్' అనే బేబీ కోతిని దాని తల్లి వదిలేసిన ఉదంతం తనను ఎంతగానో కదిలించిందని ఆమె పేర్కొన్నారు. వన్యప్రాణుల ఫోటోగ్రఫీ అంటే కేవలం కెమెరా పట్టుకుని వెళ్లడం కాదు, అది ఒక తపస్సు అని మాళవిక అన్నారు. "అడవిలోకి వెళ్లినప్పుడు మనం అక్కడ అతిథులం మాత్రమే, ఆక్రమణదారులం కాదు. జంతువుల దగ్గరకు వెళ్లేటప్పుడు మనకు ఏదో హక్కు ఉన్నట్లు ప్రవర్తించకూడదు. వాటిని గౌరవించాలి. అడవి మనకు నేర్పే అతిపెద్ద పాఠం ఓపిక . ఒక్కోసారి 12 గంటలు వేచి చూసినా ఏ జంతువు కనిపించకపోవచ్చు,

# వ్యూస్ కోసం ఎంతకైనా తెగిస్తారా?

గతేడాది విడుదలైన రణవీర్ సింగ్ సినిమా 'ధురంధర్'లో అయేషా ఖాన్, క్రిస్టల్ డిసౌజా కలిసి ఒక హిట్ సాంగ్‌లో మెరిశారు. కరాచీ వెడ్డింగ్ బ్యాక్‌డ్రాప్‌లో సాగే ఈ పాట షూటింగ్ సమయంలో తనకు పీరియడ్స్ ఉన్నాయని, ఆ నొప్పిని భరిస్తూనే చాలా కష్టపడి డ్యాన్స్ చేశానని అయేషా గతంలో ఒక ఇంటర్వ్యూలో చెప్పారు. అయితే, ఆమె చేసిన ఈ వ్యాఖ్యలను కొందరు నెటిజన్లు సోషల్ మీడియాలో మీమ్స్ చేస్తూ ఎగతాళి చేశారు. తాజాగా, ఈ విషయంపై అయేషా స్పందిస్తూ ఆగ్రహం వ్యక్తం చేశారు.. "ప్రస్తుత రోజుల్లో ప్రతి విషయాన్ని జోక్ చేయడం, డార్క్ హ్యూమర్ పేరిట నవ్వుకోవడం ఒక ఫ్యాషన్ అయిపోయింది. అన్నిటికీ నవ్వడం మంచిది కాదు. పీరియడ్స్ అనేది ప్రతి నెల మహిళలకు వచ్చే సహజమైన ప్రక్రియ. ఆ సమయంలో కూడా మేము ఎన్నో పనులు చేస్తుంటాం. నాకు అది పెద్ద విషయంగా అనిపించలేదు కాబట్టే ఇంటర్వ్యూలో మామూలుగా చెప్పాను. కానీ వారం రోజుల తర్వాత చూస్తే నా కామెంట్ ఒక నేషనల్ జోక్ అయిపోయింది" అని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా ఈ జోకులన్నీ మగవాళ్లే వేసి ఉంటారని ఆమె అభిప్రాయపడ్డారు. "మనం మన కొడుకులకు, అన్నదమ్ములకు ఈ విషయాల గురించి అవగాహన కల్పించాలి. 'ఆదిత్య ధర్ పీక్ డీటెయిలింగ్ ఇచ్చారు' అంటూ నా పీరియడ్స్ మీద జోకులు వేయడం చాలా దారుణం. కానీ నేను సిగ్గుపడటం లేదు. పీరియడ్స్ టైమ్‌లో అంత కష్టపడి డ్యాన్స్ చేసినందుకు నేను గర్వపడుతున్నాను.






# క్రేజీ కళ్యాణం: 'సూపర్ మ్యాన్' బాలరాజుగా తరుణ్ భాస్కర్ సందడి!

ఒకవైపు మెగాఫోన్ పట్టి సినిమాలు తెరకెక్కిస్తునే మరోవైపు వరుస సినిమాలు చేసుకుంటుపోతున్నాడు టాలీవుడ్ యువ దర్శకుడు తరుణ్ భాస్కర్. ఆయన ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'క్రేజీ కళ్యాణం' హోలీ పండుగను పురస్కరించుకుని ఈ చిత్రం నుంచి చిత్ర బృందం ప్రేక్షకులకు అదిరిపోయే అప్‌డేట్ ఇచ్చింది. ఈ సినిమా నుండి టాలెంటెడ్ డైరెక్టర్ కమ్ యాక్టర్ తరుణ్ భాస్కర్ ఫస్ట్ లుక్‌ని విడుదల చేస్తూ, ఆయన పోషిస్తున్న 'బాలరాజు' పాత్రను పరిచయం చేశారు. ఈ పోస్టర్‌లో తరుణ్ భాస్కర్ 'సూపర్ మ్యాన్' గెటప్‌లో కనిపిస్తూ సందడి చేస్తుండగా, సినిమాలో ఆయన క్యారెక్టర్ ఎంత ఫన్నీగా మరియు ఎనర్జిటిక్‌గా ఉండబోతుందో క్లియర్ హింట్ ఇచ్చారు. తెలంగాణ రూరల్ బ్యాక్‌డ్రాప్‌లో సాగే ఈ కథలో తరుణ్ భాస్కర్ మార్క్ కామెడీ మరియు డైలాగ్ డెలివరీ ప్రధాన ఆకర్షణగా నిలవనున్నాయి. యారో సినిమాస్ పతాకంపై బూసం జగన్ మోహన్ రెడ్డి నిర్మిస్తున్న ఈ చిత్రానికి బద్రప్ప గాజుల దర్శకత్వం వహిస్తున్నారు.

ఈ క్రేజీ ఎంటర్‌టైనర్‌లో అనుపమ పరమేశ్వరన్ హీరోయిన్‌గా నటిస్తుండగా, సీనియర్ నటుడు నరేష్ వీకే, అఖిల్ రాజ్ ఉద్దెమారి, చైతన్య రావు ఇతర ముఖ్య పాత్రల్లో మెరుస్తున్నారు. సురేష్ బొబ్బిలి సంగీతం అందిస్తున్న ఈ చిత్రానికి శ్యామ్ దూపాటి కెమెరా బాధ్యతలు, శ్రవణ్ కటికనేని ఎడిటింగ్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. పెళ్లి చుట్టూ తిరిగే ఒక ఫుల్ లెంగ్త్ కామెడీ అండ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్న ఈ సినిమా ఇప్పటికే తెలంగాణలోని పలు గ్రామీణ ప్రాంతాల్లో షూటింగ్ పూర్తి చేసుకుని, ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో ఉంది. తరుణ్ భాస్కర్ మేనరిజమ్స్ మరియు అనుపమ పరమేశ్వరన్ గ్లామర్ తోడవడంతో 'క్రేజీ కళ్యాణం'పై సినీ వర్గాల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి.

# ఈ కథ వెనుకున్న ఆలోచన అదే



వెర్సటైల్ పాత్రలతో అలరిస్తున్న వరలక్ష్మి శరత్ కుమార్ స్వీయ దర్శకత్వంలో, తన సోదరి పూజా శరత్ కుమార్‌తో కలిసి దోస డైరీస్ బ్యానర్ పై నిర్మిస్తున్న చిత్రం 'సరస్వతి'. హై-కాన్సెప్ట్ థ్రిల్లర్‌గా రూపొందుతున్న ఈ చిత్రం నుంచి ఇప్పటికే విడుదలైన ట్రైలర్ ప్రేక్షకులలో క్యురియాసిటీ పెంచింది. మార్చి 6న ఈ సినిమా థియేటర్స్‌లో విడుదల కానుండగా.. నిర్మాత పూజా శరత్ కుమార్ సినిమా విశేషాలు పంచుకున్నారు. 'సరస్వతి మంచి థ్రిల్లింగ్ ఎలిమెంట్స్, ట్విస్టులు ఉన్న వన్ ప్యాకేజ్ పటాక. మీరందరూ చాలా ఎంజాయ్ చేస్తారు. రెండు గంటల సినిమాని ఎంత గ్రిప్పింగా చేయాలో అంత అద్భుతంగా తీర్చిదిద్దాం. వరలక్ష్మి మంచి విజన్‌తో ప్రియమణి క్యారెక్టర్‌ని డిజైన్ చేసింది. ఆ క్యారెక్టర్‌కి ప్రియమణి పర్ఫెక్ట్ యాప్ట్. చాలా మంచి పెర్ఫార్మెన్స్ ఇచ్చారు. సరస్వతి క్రైమ్ థ్రిల్లర్. చాలా మంచి సోషల్ మెసేజ్ ఉంది. ఈ ట్రైలర్‌లో ప్రతి అమ్మాయి సరస్వతి లాగా ఉండదు సమయం వస్తే కాళీలా మారుతుంది అనే ఒక డైలాగ్ ఉంది. ఈ కథ వెనుక ఉన్న ఆలోచన అదే. ఒక స్ట్రాంగ్ విమెన్ క్యారెక్టర్ ఇందులో చూస్తారు. చాలా బలమైన కథ ఇది. సినిమా చూస్తున్నప్పుడు ఆడియన్స్ కథకి చాలా కనెక్ట్ అవుతారు' అని చెప్పుకొచ్చారు.

The Publisher, Editor seggem kiran kumar 8-6-128/m,TKR collage road , Nandanavanam colony, kharmanghat,Rangareddy, Telangana - 500079.
mail : vaarthasandhya@gmail.com, www.vaarthasandhya.in epaper.vaarthasandhya.in. Cell : 73961 22101 , 99517 51662.